స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 239 * హైదరాబాదు 12—9—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

101899

ఉస్మానియా, బొంబాయి, జాదవపూర్ యూనివర్సిటీల్లో అమెరికన్ విద్యాపీఠాలు

న్యూఢిల్లీ, సెప్టెం 11

బొంబాయి, జాదవపూరు, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో అమెరికన్ విద్యాపీఠాలను నెలకొల్పు తలపెట్టారు. ప్రతి విశ్వవిద్యాలయానికీ ఒక్కొక్కరు చొప్పున యీ విద్యాపీఠాలకు ముగ్గురు ప్రొఫెసర్లను నియమిస్తారు. ఇందుకై పి. ఎల్. 480 నిధులనుంచి ఎంత సొమ్ము లభ్యమవుతుంతో తెలియదు. ఈవాళ లోకసభలో కేంద్ర విద్యామంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ పై సమాచారం తెలియజేశారు.

తుది వేలం అమ్మకం

హైదరాబాద్‌లో శ్రీమతి సంగం లక్ష్మీబాయ్ (పార్లమెంట్ సభ్యురాలు) ఇటీవలమీపమున గల పక్కా ఇంటి నెం. 17-1-197 స్థలమై శాల్యం సుమారు 2000/- చ. గజములు గలిగి నల్లా, లైటు, మోటార్ గ్యారేజ్, చుట్టూ ప్రహరీగోడతో గల దానిని 15-9-63 ఆదివారం ఉ॥ 10-0 గ॥ వేలం వేయబడును.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్ (రిజిష్టర్డు)

ఉస్మాన్ గంజ్ ఎదుట, తోప్‌ఖానారోడ్, హైదరాబాద్.

గుజరాత్ ముఖ్యమంత్రి జీవరాజ్ మెహతా రాజీనామా

ఢిల్లీకి వెళ్లే ఎయిర్ మెయిల్ వైకౌంట్ కూలి 18 మంది మృతి

వారిలో బొంబాయి ఫిలింరంగానికి చెందిన ఇద్దరు, ఇద్దరు సింహళ విద్యార్థులు, ముగ్గురు జెపాన నిపుణులు

నాగ్‌పూర్, సెప్టెం 11

నాగపూరు నుండి బైలుదేరిన రాత్రి ఏర్ మెయిల్ వైకౌంట్ విమానం తెల్లవారు జామున భోపాల్—ఝాన్సీ లమధ్య కూలిపోయిన ప్రమాదంలో అందున్న 18గురు ప్రయాణీకులు, 5గురు వైమానిక సిబ్బంది చనిపోయారు, ఈ విమాన ప్రమాదవార్తను పార్లమెంటులో వెల్లడిస్తూ విమాన యాన శాఖ మంత్రి శ్రీ రాజబహద్దరు న్యాయవిచారణ జరిపించబడగలదని ప్రకటించారు.

నేటి వేకువజామున నాగపూర్ నుండి ఢిల్లీకి బయలుదేరిన నైట్ ఎయిర్ మెయిల్ వైకౌంట్ విమానం భోపాల్ ఝాన్సీల మధ్య లలిత్‌పూర్ సమీపంలో కూలిపడినదని నాగపూర్ విమానాశ్రయ అధికారులకు ఆ దిన మధ్యాహ్నం తెలుస్తున్నది. ఈ విమానాన్ని వెదకడానికి రెండు డకోటా విమానాలు నేటి ఉదయం ఢిల్లీ నుండి బయలుదేరి వెళ్ళినవి.

నాగపూర్‌లో రాత్రి 2-30 గంటలకు బయలుదేరిన ఈ విమానం తెల్లవారు ఝామున 4-45 గంటలకు ఢిల్లీకి చేరవలసి ఉండగా మధ్యత్రోవలో ఈ ప్రమాదం జరిగినది. దీనిలో 18 మంది ప్రయాణీకులు ఐదుగురు విమాన సిబ్బంది ఉన్నారు. లలిత్‌పూర్‌కు దక్షిణముగా 30 మైళ్ళ దూరములో ఈ విమాన అవశేషాలు కాన్పించాయి. ఈ విమానప్రమాదస్థలానికి సమీపంలో గల రైల్వేస్టేషన్ సెంట్రల్ రైల్వేపై గల కరోందా.

కూలిపడిన ఈ విమానంలోని ప్రయాణీకులంతా కలకత్తా, మద్రాస్, బొంబాయి లాటి వివిధప్రాంతాలకు చెందినవారు.

ఆగ్రానుండి భారత విమానదళానికి చెదిన ఒక హెలికాప్టర్ ఈ విమానము ఎచ్చట కూలిపడినదో వెదకడానికి వెళ్ళింది.

ఈ విమానంలో గల ప్రయాణీకులలో ముగ్గురు జపానీయులు కలరని తెలుస్తున్నది. దీనిలోగల మొత్తం 13 మంది ప్రయాణీకులలో ఐదుగురు మద్రాస్ నుండి 5 గురు బొంబాయి నుండి ముగ్గురు నాగపూర్ నుండి ఎక్కారు. కలకత్తానుండి ప్రయాణీకులు ఎవరూ లేరు

విమానం కూలిపడినప్రదేశానికి సమీపస్థలమగు కొరందా రైల్వే స్టేషన్ సూరత్ జిల్లాలోని ఈ ప్రాంతం మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ సరిహద్దులలో కలదు. కొరందా భోపాల్‌కు 150 మైళ్ళ దూరంలో కలదు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రతినిధి ఒకరు ఈ విమానశిథిలాలు మానియా గ్రామానికి తూర్పుగా నాల్గుమైళ్ళ దూరంలో కాన్పించాయని ఈ స్థలము ఆగ్రాకు 40 కిలోమీటర్ల దూరములో వున్నదని, విమానంలో వున్నవారిలో ఎవరూ బతికివున్న జాడలు కాన్పించడము లేదని తెలిపారు. ఈవిమానంలో కల జపానీయుల పేర్లు అన్. ఓకోయ్, ఎం. యామామోటో, వై. మిశికావా.

నేడు ఈ విమాన ప్రమాదలో మరణించిన వారి శవాలను ఢిల్లీకి చేరవేశారు,

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఒక సంతాప ప్రకటన కాపిస్తూ మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ విచారాన్ని అందజేశారు.

ప్రస్తుతం కాన్పూరులో ఉన్న ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సతీశ్ చంద్ర ఈ ప్రమాద వార్తవిని దిగ్భ్రాంతిచెందారు రేపు ఉదయానికాయన ఢిల్లీ చేరుకుంటున్నారు.

ప్రమాదానికి, ముందు విమానపు యంత్రాలేమీ చెడిపోయిన సంఘటన కూడా లేదనీ వాతావరణ పరిస్థితులు కూడా ప్రతికూలముగా లేని పరిస్థితిలోనే ఈ ప్రమాదం జరిగిందనీ తెలుస్తున్నది.

చనిపోయిన ప్రయాణీకుల వివరాలు కొన్ని ఇవి:

ఫిలిం నిర్మాత డి. కె. దత్తా, అజంతా ఫిలిమ్స్ జనరల్ మేనేజర్ నాథీలాల్ షా, ఎం.వి. కృష్ణమూర్తి (వ్యాపారస్తుడు), రష్యాకు ఉన్నత విద్యకై వెళ్ళనున్న సింహళ విద్యార్థులు సిల్వా, ధర్మకీర్తి; ముగ్గురుజపాన్ మైనింగ్ నిపుణులు.

ఎం.పి. శాసనసభలో పాల్గొనవచ్చునా?

బిహారు నూతన మంత్రి జైపాల్ సింగ్ విషయంలో మీమాంస

పాట్నా, సెప్టెం 11

పార్లమెంటుసభ్యుడు రాష్ట్రశాసన సభ సమావేశాల్లో పాల్గొనవచ్చునా అనే ప్రశ్న నిన్న బిహారు శాసనసభలో ఉత్పన్నమైంది.

సెప్టెంబరు 8న బిహారు మంత్రిగా ప్రమాణాన్ని స్వీకరించిన (రద్దయిన) మునుపటి జార్ఖండ్ పార్టీ నాయకుడు శ్రీ జైపాల్ సింగ్ (ఎం.పి) రాష్ట్రశాసనసభలో పాల్గొనడాన్ని పి.ఎస్.పి.సభ్యుడు శ్రీ సభాపతిసింగ్ ప్రశ్నించారు. ఆయన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వకుండా శాసనసభలో పాల్గొనరాదనిఆయనఅన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వినోదానందఝా జవాబిస్తూ శ్రీ జైపాల్ సింగ్ శాసనసభలో పాల్గొనవచ్చునని, కాని శాసనసభ్యుడుగా ఎన్నికయ్యేవరకూ ఓటు హక్కుఉండదని మంత్రిగా నియమింపబడిన లేదీనుండి లోకసభా సభ్యుడుగా ఆయనకు జీతం మాత్రం ఏతేదీనుండి అగిపోతుందనీ వివరించారు.

పాకిస్తాన్ నుండి సింకియాంగ్ రాజధానికి విమాన సర్వీసు

పాక్-చైనా విమాన ఒప్పందాన్ని అనుసరించి ప్రారంభం

రావల్పిండి, సెప్టెం 11

పాకిస్తాన్ ఇంటర్ నేషనల్ ఎయిర్ లైన్స్ ఫోకర్ ఫ్రెండ్ షిప్ విమానం చైనాలోని సింకియాంగ్ రాష్ట్ర రాజధాని కాస్గర్‌కు తొలి ప్రయాణాన్ని చేసింది.

18 వేల అడుగుల ఎత్తుగల మంచు కప్పబడిన పామీర్ పీట భూమిమీదుగా ప్రయాణించి ఈ విమానం రెండున్నర గంటలలో కాస్గర్‌కు చేరుకున్నది.

ఈ మధ్య పాకిస్తాన్ చైనాతో చేసుకున్న విమాన ఒప్పందాని అనుసరించి లాహోర్ కాస్గర్ లమధ్య విమాన సర్వీసు నడపబడుతుంది. ఇది తొలుత కమర్షియల్ సర్వీస్‌గానే ఉంటుందని తెలుస్తున్నది. కాస్గర్‌కు వెళ్ళిన ఈ మొదటి విమాన ప్రయాణంలో చైనాలోని పాకిస్తాన్ రాయబారి మేజర్ జనరల్ ఎస్. ఎం. ఎం. మీర్జా పాకిస్తాన్ చైనా సరిహద్దు నిర్ణాయక కమిషన్ సభ్యులు వెళ్ళారు.

పార్లమెంటు ముందు స్వరకారుల ప్రదర్శనలు

మొత్తం 22 మంది అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెం 11

బంగారం కంట్రోల్ ఉత్తర్వును ఉపసంహరించాలంటూ ఈవేళ పార్లమెంటువద్ద ప్రదర్శనలు చేసిన మరో 78మంది స్వర్ణకారులు అరెస్టయ్యారు నేటి అరెస్టులతో ఇప్పటికి 222 మంది స్వర్ణకారులు నిర్బంధి పబడినారన్న మాట.

సింహళ హైకమీషనర్

న్యూఢిల్లీ, సెప్టెం 11

భారతదేశంలో సింహళ హైకమీషనరుగా నియమితులయిన శ్రీ హెచ్. యస్. అమెరసింఘే నిన్న రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌కు అధికార నియామక పత్రాలను సమర్పించారు.

ఆక్సిజన్ కొవ్వొత్తి

న్యూఢిల్లీ, సెప్టెం 11

పీల్చడానికి అవసరమైన ప్రాణవాయువు సరఫరా చేసేందుకు ఢిల్లీలోని రక్షణ విజ్ఞాన సంస్థ ఒక ఆక్సిజన్ కొవ్వొత్తిని తయారుచేసింది. ఈ కొవ్వొత్తి పైన ఒక తీగటోపీ వుంటుంది. ఆ తీగను మీటితే కొవ్వొత్తి వెలిగి ప్రాణవాయువును విడుదల చేస్తుంది. మన జవానులు ప్రాణవాయువు ఎక్కించే అతి బరువైన సాధనాలను మోసుకు వెళ్ళవలసివచ్చేది. ఇప్పుడు ఆ బెడద తీరిపోయింది.

4 వేల గడియారాల పట్టుబడి

పాలం విమానాశ్రయంలో 7 గురి నిర్బంధం

న్యూఢిల్లీ, సెప్టెం 11

సింగపూర్ నుండి వస్తున్న ఏడుగురు భారతీయులవద్ద ఈ ఉదయం పాలం విమానాశ్రయంలో 5 లక్షల విలువ చేసే 4 వేల గడియారాలను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. సూట్ కేసుల్లోనూ దేహసంచుల్లోను, థర్మాస్ ఫ్లాస్కుల్లోను రహస్యంగాఉన్న అరల్లో అవి దాచబడ్డాయి.

వారివద్దనే 4 వేల భారత కరెన్సీ నోట్లు, 12 తులాల బంగారం కూడా పట్టుబడింది.

వీరంతా భారతీయ పాస్‌పోర్టులున్న టికెటన్లని భావించబడుతున్నది. ఢిల్లీ, బొంబాయి, కలకత్తాల్లోని గడియారాల వ్యాపారులకోసం వీరు రహస్యముగా గడియారాలు చేరవేస్తున్నట్లు కూడా అనుమానించబడుతున్నది.

ఆరోపణలు లేకపోయినా విభేదాలవల్ల వైదొలిగి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని పరిపోషించిన నాయకుడనీ కాంగ్రెస్

అధ్యక్షుని ప్రకటన

అహ్మదాబాద్, సెప్టెం 11

గుజరాత్ ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా ఈరాత్రి తన పదవికి రాజీనామా ఇచ్చారు; రాజీనామాను గవర్నరు మెహిదీనవాజ్‌జంగ్ ఆమోదించారు. నేడు గుజరాత్ శాసనసభలో డా॥ మెహతా మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానం 101-50 వ్యత్యాసంతో వీగిపోయిన అనంతరమే డా॥ మెహతా టెలిఫోన్‌పై కాంగ్రెసు అధ్యక్షునితో మాట్లాడి ప్రాథమిక సమస్యలపై పార్టీసభ్యులతో విభేదాలు కారణంగా రాజీనామా ఇస్తున్నానని తెలిపి గవర్నరును కలిసి రాజీనామాపత్రంఅందజేశారు.

రాజీనామా చేసిన డా॥ జీవరాజ్ మెహతా రేపు బైలుదేరి ఢిల్లీ వెళ్తున్నారు. అక్కడాయనప్రధాని నెహ్రూను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుస్తారు.

డా॥ మెహతా శాసనసభలో అవిశ్వాస తీర్మానం ఓడిన అనంతరం మంత్రి మండలి సమావేశం జరిపి తోటి మంత్రులతోను చీఫ్ సెక్రెటరీతోను వీడ్కోలు సూచకంగా కరచాలనంచేసి అసెంబ్లీ కాంగ్రెసుఅధ్యక్షునితో ఫోన్ పైసంభాషించారు. రాత్రి 8 గంటల అనంతరం గవర్నరుకు రాజీనామా అందజేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీజి. సంజీవయ్య డా॥ మెహతా రాజీనామాను గురించి వ్యాఖ్యానిస్తూ కాంగ్రెసుశాసన సభ్యుల్లో పలువురి అభిప్రాయాలపరారము డా॥ మెహతా రాజీనామాచేసి ఉత్తమ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని పోషించారన్నారు. ఆయన సమర్థుడైన పాలకుడు, గౌరవనీయ నాయకుడునని ఆయనపై ఎట్టి ఆరోపణలూ లేకపోయినా ఆయన కూ కాంగ్రెసుశాసనసభ్యులు పలువురుకూ మధ్య అభిప్రాయ భేదాలు పెరగడం దురదృష్టకర పరిణామమనీ శ్రీ సంజీవయ్య అన్నారు. గుజరాత్ మాజీ హోంమంత్రి శ్రీ రసిక్‌లాల్ పరీఖు పై ఆరోపణలు విచారింపబడగలవనికూడా శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

అక్టోబరులో అసెంబ్లీ సమావేశాలు

నెలరోజులపాటు కొనసాగనున్నట్టు అధికారవర్గాల వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 11

అక్టోబరు నెల ఆఖరువారములో రాష్ట్రశాసనసభ, శాసనమండలి సమావేశమవుతున్నది. గవర్నర్ శ్రీ నగేశ్ ఈ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు.

సెప్టెంబరు 14వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశమై ఏ తేదీలలో రాష్ట్రశాసనసభ, శాసనమండలి సమావేశమయ్యేదీ నిర్ణయిస్తుందని తెలుస్తున్నది.

ఈ మారు అసెంబ్లీ సుదీర్ఘంగా సమావేశంకాగలదనీ, అధికారవర్గాలు వెల్లడించిన ప్రకారం నెలరోజులవరకు కొనసాగగలదనీ. పెక్కు అంశాలను పరిశీలించవలసిఉందనీ తెలుస్తున్నది.

కలకత్తాలో పాక్ గూఢచారి చర్యలు

8 మంది అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెం 11

కలకత్తాలో కొనసాగుతున్న పాకిస్తానీ గూఢచారిత్వ కుట్రకు సంబంధించిన ఎనిమిది మంది అరెస్టు చేయబడినారని హోం వ్యవహారాల స్టేట్ మంత్రి పాజార్నవిస్ నేడు లోకసభలో సిసి. బారువాకు తెలిపారు. ఈ కుట్ర గత జూన్ నెలలో తెలుసుకొనబడింది.

పాక్ ఆరోపణకు భారత ప్రభుత్వ నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 11

కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయానికి అందజేసినట్లు తెలుస్తున్నది. భారతదేశంలో పాకిస్తాన్ ఉద్యోగుల గూఢచారి చర్యలవల్ల వారిని పాకిస్తాన్‌కు పిలిపించుకోవాలని భారతప్రభుత్వము సూచించిన దుకు ప్రతిగా పాకిస్తాన్ ఈ ఆరోపణతో ఒక కట్టుకథ అల్లిందని భారతప్రభుత్వ వర్గంలో ఉన్నది.

నేడు మరో పత్రంద్వారా పాకిస్తాన్ ఉద్యోగులు ఏ పరిస్థితుల్లో అరెస్టయినదీ వారి గూఢచారి కార్యకలాపాలెట్టివో వివరిస్తూ పాక్ ప్రభుత్వానికి తెలుపబడింది.

సుకర్నోను విమర్శించిన టీచరుకు 15 నెలల శిక్ష

జకార్తా, సెప్టెం 11

తూర్పు ఇండోనీషియాలోని ఫ్లోర్స్ దీవిలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఉపన్యాసమిస్తూ ప్రెసిడెంటు సుకర్నోను విమర్శించినందుకు 15 నెలల జైలు శిక్షకు గురయ్యాడు. ప్రెసిడెంటు సుకర్నో మంచి వక్త యేగాని మెదడులేదని ఆ ఉపాధ్యాయుడు తన ఉపన్యాసములో విమర్శించాడట.

కాశ్మీర్ ప్రధాని రాక

ప్రయాణానికిముందు విద్యామంత్రి సాదిఖ్‌తో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెం 11

కాశ్మీరు ప్రధాని బక్షీగులామహమ్మదు శ్రీనగరునుండి నేడిక్కడికి చేరారు. ఆయన ఇక్కడ ఐదురోజులుంటారు.

జాతీయ రక్షణమండలి సమావేశానికి ఆయన హాజరు కావడమేకాక ప్రధాని శ్రీ నెహ్రూను కూడా కలుస్తారు. బక్షీ నేడు ఢిల్లీకి బైలుదేరేముందు కాశ్మీరు విద్యామంత్రి శ్రీ జి. ఎం. సాదిఖ్‌తో రెండు గంటలు చర్చలు జరిపారని తెలుస్తున్నది.

బక్షీ రాజీనామా ఆమోదించబడి ఆయన సంస్థాగత నాయకత్వానికి పూనుకుంటే కాశ్మీరు ముఖ్యమంత్రిగా సాదిఖు ఎన్నుకోబడే అవకాశాలున్నట్లు అభిజ్ఞులద్వారా తెలుస్తున్నది.

చిన్న మొత్తాల పొదుపు పథకాలక్రింద రికార్డు వసూళ్లు

బడ్జెట్ అనంతరం నాలుగు మాసాలలోనే 24.84 కోట్ల సేకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 11

వివిధ తరహాల చిన్న మొత్తాల పొదుపు పథకాల క్రింద బడ్జెటు అనంతరం నాలుగు మాసాలలోనూ 24.84 కోట్లు చేకూరాయనీ, కిందటేడు అదే సమయానికి 8.09 కోట్లు మాత్రమే చేకూరిఉన్నాయనీ, ఈసారి వసూలయినంత మొత్తం యెన్నడూ వసూలు కాలేదనీ నేడు రాజ్యసభలో డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా తెలియజేశారు.

నిర్బంధ పొదుపు పథకము వలన చిన్న మొత్తాల పొదుపు పథకం దెబ్బతిన్నదనే వాదాన్ని ఆమె నిరాకరించారు.

నికరపు వసూళ్లు 1961-62 లో 87.8 కోట్లు ఉండగా 1962-63 లో 77 కోట్లకు తగ్గాయనీ ఈ తగ్గుదల పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లకు సంబంధించినదనీ, అవి అడిగినప్పుడు ఇచ్చివేయబడుతుంటాయి కాబట్టి లెక్కలో హెచ్చుతగ్గులు తప్పదనీ శ్రీమతి తారకేశ్వరి సిన్హా అన్నారు.

జగిత్యాల సమితిలోని 24 పంచాయత్‌లలో అత్యవసర సంఘాల ఏర్పాటు

కరీంనగర్, సెప్టెంబరు 11

జగిత్యాల్ పంచాయత్ సమితిలోని 24 గ్రామ పంచాయతీలలోనూ అత్యవసర సంఘాలు ఏర్పాటు చేయబడినవి. దళపతులు నియమించబడ్డారు. వారికి కావలసిన శిక్షణ ఇవ్వబడుతున్నది.

జగిత్యాల సమితి మొత్తం జనాభా 50,636 కాగా, 1,641మంది గ్రామీణ వలంటీరు దళంలో చేరినారు. రక్షణ లేబర్ బ్యాంకులలో 24,662 మంది చేరినారు.

కొండవల్లి పంచాయతీకి చెందిన హనుమాజీపేట లేబర్ బ్యాంకు సభ్యులు ఒక గది గల పాఠశాల భవనము నిర్మించే పని చేపట్టారు. ఈ భవనానికి రెండువేల రూపాయలు వ్యయం కాగలదని అంచనా.

ఈ సంవత్సరం ఆగస్టు నాటికి 1500 రూపాయల విలువచేసే పని పూర్తి చేయబడినది.

రేణుగుంటలో ఒక రోడ్డు పనిని గ్రామీణ లేబర్ బ్యాంకు సభ్యులు చేపట్టారు. ఇంత వరకు 662 రూపాయలు విలువ చేసే పని పూర్తి చేయబడింది.

మహబూబ్‌నగర్‌లో 105 గంటలు సైక్లింగ్

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

మహబూబ్‌నగరు, సెప్టెం 11

మహబూబునగర పట్టణములో 105 గంటలు క్రిష్ణారెడ్డి అను వ్యక్తి సైకిల్ నిర్విరామంగా నడిపారు. ఈ అయిదురోజులుఆహారనిద్రలులేకుండా నిర్విరామంగా కొనసాగించిన ఇతనికి ప్రజలనుండి అనేక బహుమతులు లభించాయి. ఈనెల 9వతేదీ సాయంకాలం అయిదు గంటలకు జిల్లా కలెక్టరు దస్తగిరు ఖుర్షీద్ సైకిల్ పైనుంచి దింపగా ప్రజలు హర్షధ్వనులు గావించారు. పూలమాలలతోపాటు నోట్లతో చేయబడిన హారము ఒకటి వీరికి వేయబడినది. దాదాపు రెండువేలమంది ప్రజలు ఈ ప్రదర్శనాన్ని తిలకించారు.

బొకారో కర్మాగారానికై విదేశీ బెండ్లరు

ప్రభుత్వ రంగములోనే నిర్మాణానికి కేంద్రం పూనుకోగలదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 11

ప్రభుత్వ రంగంలోనే బొకారో ఉక్కుకర్మాగార నిర్మాణానికి భారతప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో కృషిసాగిస్తుందని కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో హర్షధ్వనులమధ్య ప్రకటించారు. ఈ కర్మాగార నిర్మాణానికై అమెరికాతోసహా ప్రపంచ దేశాలన్నింటినుండీ బెండర్లు ఆహ్వానిస్తామని కూడా ఆయన చెప్పారు.

నేడు 30 మంది సభ్యులుచేసిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం బొకారో కర్మాగారానికై ఏ దేశం నుండీ ప్రత్యేకించిఇతమిత్థమైనసహాయ సంసిద్ధత అందజేయబడలేదని కూడా అన్నారు.

భారతదేశానికి బొకారో కర్మాగారంఆవశ్యకత ఎంతైనాఉన్నదంటూ శ్రీ సుబ్రహ్మణ్యం భారతీయ సామర్థ్యాన్ని భారతీయ నిపుణులనూ ఈ నిర్మాణానికి పిలుస్తున్నంతగా వినియోగించుకుంటామనీ ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి అవసరమైన యంత్రాలు తయారీ భారతదేశంలో ఎంతవరకూ ఉంటే అంతవాడుకొంటామనీకూడా ప్రకటించారు.

రాంచీలోరష్యాసహాయంతోనిర్మాణమౌతున్న భారీయంత్రాలకర్మాగారంలో ఉక్కుకర్మాగారాల యంత్రాలు తయారు కాగలవు.

మనదేశంలో లభించని యంత్రాలకై అమెరికాతోసహా అన్నిదేశాలనుండి బెండర్లు ఆహ్వానిస్తాయని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ కర్మాగారం నిర్మాణానికి యంత్రాలు సప్లయి చేసేందుకు పరపతి కల్పించడానికి ఈ వరకే వాగ్దానాలుచేసిన దేశాలవిషయం దృష్టిలో ఉంచుకోబడతుందనీ ఏ దేశాలనుండి యంత్రాలు తెప్పించుకోబడుతాయో ఇప్పుడే చెప్పడం కష్టమనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

నాల్గు మిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తిఉండే బొకారో ఉక్కు కర్మాగారానికై 550 కోట్లు వ్యయమౌతుంది. ఇందులో పగభాగం విదేశీ మారకద్రవ్యం అవసరమౌతుందని ప్రస్తుత అంచనాలవల్ల తెలుస్తున్నది. అమెరికన్ సర్వేబృందం సూచించిన టార్గెట్ తేదీకన్న ఐదు సంవత్సరాలు ముందుగానే 1970-71 లో ఈ కర్మాగార నిర్మాణం - రెండుదశల్లో - పూర్తి చేయబడుతుంది.

విద్యార్థులలో అసౌకర్యాల తొలగింపు

విద్యార్థి సంఘాల లక్ష్యం కావాలని ఆంధ్ర విద్యాలయ సభలో మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య సూచన

హైదరాబాద్, సెప్టెం 11

ఆంధ్రవిద్యాలయ విద్యార్థిసంఘపు ప్రారంభోత్సవము కట్టెలమండిలోని ఆంధ్ర విద్యాలయములో 9 వ తేదీన జరుపబడెను. సభకు విద్యుచ్ఛక్తిబోర్డు చైర్మన్ శ్రీ జె.వి. నరసింగరావు అధ్యక్షతవహించారు. లఘు పరిశ్రమల శాఖామాత్యులు డా॥ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవము గావించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగయ్య నాయుడు స్వాగతోపన్యాసమిచ్చారు. విద్యార్థి సంఘ అధ్యక్షుడు కె. వెంకట్రాములు మంత్రి జిల్లాపరిషదధ్యక్షులుగా, మంత్రిగా, సంఘ సేవకుడుగా కావించిన సేవ పేర్కొనుచు సన్మాన పత్రము సమర్పించారు. సంఘ కార్యదర్శి ఎం. వాసుదేవరావు 1963-64 కార్యక్రమ ప్రణాళిక సమర్పించారు.

పిదప శ్రీ లక్ష్మీనరసయ్య విద్యాలయ పాలకవర్గ సభ్యులుగా తమకు సంస్థతోగల పరిచయాన్ని ప్రస్తావించి శ్రీ కె.వి. రంగారెడ్డి, శ్రీ జె.వి. నరసింగరావుల కృషి ఫలితముగా యీ సంస్థ శాఖోపశాఖలుగా అభివృద్ధిచెందిదోమలగూడలో స్వంత భవన నిర్మాణము కూడ జరిగినదని పేర్కొన్నారు విద్యార్థిసంఘముల ప్రత్యేకతను ఉగ్గడించుచు విద్యా సంపాదనలో తమకు గల అసౌకర్యములను ప్రధానోపాధ్యాయులకు తెలిపి వానిని తొలగించుకొనుట ముఖ్యధ్యేయమై యుండవలెనని సూచించారు. విద్యార్థులు రాజకీయ రంగముల గురించి తెలుసుకొనవచ్చును గాని వానిలోపాల్గొని సమ్మెలుమున్నగువాటికి ప్రయత్నింపరాదు. పెద్ద తరగతి విద్యార్థులు క్రమశిక్షణ గలవారై చిన్నతరగతులలోని వారిని సక్రమముగా నడుపవలెనని మంత్రి పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడ ఉపాధ్యాయులతో పాటు బాలుర విద్యాభివృద్ధి, క్రమశిక్షణలకై శ్రద్ధ వహింపవలెను. క్రమశిక్షణ కొరవడినందు వలననే ఉత్తర హిందూ స్థానమున విశ్వవిద్యాలయాలే మూసివేయబడినవి. కాని ఈవ్యాధి దక్షిణహిందూస్థానమునకు ప్రాకనందుకు సంతసమును వెలిబుచ్చిరి. విద్యవలన వినయాది గుణగణములు అలవడును. పాఠశాలలో నైతిక విద్యతోబాటు ఆధ్యాత్మిక విద్యనునైతము నేర్చుకొనవలెనిరి. తాము చదువుకొనిన పాఠశాలను అందలి ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువరాదని ఉపదేశించి తమ గురువులను శ్రీ అమరనాథశాస్త్రిని కీ॥శే॥ శివశంకర్ అయ్యరును ప్రశంసించారు. పిదప శ్రీ జె. వి. నరసింగరావు ఉపన్యసించుచు కార్మికసంఘములకును విద్యార్థి సంఘములకుగల భేదముల వివరించారు. కార్మికసంఘ యజమానులు తక్కువయిచ్చి ఎక్కువ పనిని ఆశించెదరు, కార్మికులు - యజమానులమధ్య ఘర్షణకు అవకాశముండును. కాని విద్యార్థులు తమ ఉపాధ్యాయులవలన అపారఫలితము పొందు అవకాశము గలదనిరి. ఉపాధ్యాయులు బాలురయెడ ప్రేమకలిగి విద్యాదానముగావించి వారి అభివృద్ధినిచూచి మురిసిపోవుదురనిరి. విద్యార్థులలో ఐకమత్యము చాలా అవసరమనియు మతవిద్యాలయ గతచరిత్ర ప్రశంసనీయమనుటకు అనతకృష్ణ స్మారకపోటీలు నిదర్శనము అనిరి. పరీక్షాఫలితములు నూటికినూరుశాతం ఉండవలెనేగాని మనకంటే తక్కువఫలితము వారిని చూచి సంతృప్తిపడరాదనియు ఉపాధ్యాయుల ఆదర్శజీవితములను విద్యార్థులు అలవరుచుకొనవలెననియు ఉద్ఘాటించిరి. విద్యార్థిసంఘ సహాయ కార్యదర్శి ఎం. వి. నాగేంద్రరావు వందనసమర్పణలతోను జాతీయగీతముతోను సమావేశము ముగిసినప్పిమ్మట విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమము నిర్వహించబడింది.

సైనిక దళాల పౌర శాఖల సిబ్బంది సంక్షేమ నిధి

పదిమంది సభ్యులతో నిధి నిర్వహణ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 11

సైనిక దళాల ప్రధాన కార్యస్థలాలకు, అంతర్ సర్వీసు సంస్థలకూ పౌరశాఖల సిబ్బందికి, వారి కుటుంబాలకు ఇబ్బందులలో ఉన్నప్పుడు ఆర్థిక సహాయం అందచేసే నిమిత్తం విరాళం పద్ధతి సంక్షేమ నిధి ఏర్పాటుచేయబడింది. తరగతుల వారీగా నెలసరి విరాళాలుకాక ఈ సంక్షేమ నిధికి ఉద్యోగులు స్వాచ్ఛాలిక స్వచ్ఛంద ప్రాతిపదికపై విరాళాలు పంపుకోవలసి ఉంటుంది. నెలకు రూ. 751లేదా అంతకు పైబడి వేతనం తెచ్చుకుంటున్న ఆఫీసర్లు నెలకు ఒక రూపాయి చొప్పున, రూ. 750-501ల మధ్య నెలజీతం వచ్చే ఉద్యోగులు నెలకు 75 న.పై.లు చొప్పున ఈనిధికి విరాళాలు చెల్లించాలి. చలనచిత్ర ప్రదర్శనలు, ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటుచేసి వాటికి టికెట్ల అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ము ఈ నిధికి జమకడతారు.

ఈ నిధిని నిర్వహించడానికి పదిమంది సభ్యులతో కూడిన ఒక సంఘం ఏర్పాటు చెయ్యబడుతుంది.

సాంకేతిక విజ్ఞానసంస్థల సమితి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 11

సాంకేతిక విజ్ఞాన సంస్థల సమితి తృతీయ సమావేశం ఈనెల 14వ తేదీ శనివారంనాడు న్యూఢిల్లీలో జరుగుతుంది. కేంద్ర శాస్త్రపరిశోధనలూ, సాంస్కృతిక వ్యవహారాల, విద్యా శాఖా మంత్రి, ప్రొఫెసరు హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహిస్తారు.

ఈ సంస్థల శాఖాలు 1963-64వ సంవత్సరపు సవరించిన అంచనాలనూ 1964-65వ సంవత్సరపు బడ్జెటు అంచనాలనూ యీ సమితి పరిశీలించి. 1964-65లో వీటికి కేటాయించవలసిన సొమ్మును గురించి కేంద్రప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది.

ఈ సంస్థల ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహణ పద్ధతిని యీ సమావేశము సమీక్షిస్తుంది | ఈ సంస్థలకు అంతర్విశ్వవిద్యాలయమండలిలో సహాచర్యత మిచ్చే ప్రతిపాదనను కూడా యీ సమితి పరిశీలిస్తుంది.

—....

కార్మిక చట్టం క్రింద నమోదులు

హైద్రాబాద్, సెప్టెం 11

గుంటూరులోని గుంటూరు పట్టణ కాపీ పనివారి సంఘం, వరంగల్లులోని ధాన్యం, మానెమిల్లుల పనివారల సంఘము భారత కార్మికచట్టము క్రింద నమోదయినవి.

—....

కార్పొరేషన్ కార్యాలయాల తనిఖీకి శ్రీ మోహిన్ బిన్ శబ్బీర్ నియామకం

హైద్రాబాద్, సెప్టెం 11

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాలను, తనిఖీచేసి అది పనిచేస్తున్న తీరుపై అక్టోబరు నెలాఖరుకల్లా రిపార్టుసమర్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు శ్రీమోహిన్ బిన్ శబ్బీర్‌ను ఆదేశించింది.

మున్సిపల్ కార్పొరేషన్ పాలనను ఏ విధంగా అభివృద్ధి పర్చడానికిగాను కార్పొరేషన్ పని చేస్తున్న తీరును తనిఖీచేసి సిఫారసులు చేయవలసిందిగా కొన్ని సంవత్సరాల క్రితము ప్రభుత్వం శ్రీ సి. నరసిమ్హాను నియమించిన విషయము మా పాఠకులకు విదితమే.

1956 సంవత్సరపు మున్సిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించడానికి చర్యలు తైకొనేందుకు వీలుగా శ్రీ నరసిమ్హా చేసిన సిఫారసులలో పెక్కింటిని కార్పొరేషన్ పరిశీలనకు పంపించడము జరిగింది. సిఫారసులకు కార్పొరేషన్ ఇంకా పరిశీలిస్తున్నది.

—....

మెట్టూరు ట్యూనల్ పవర్ స్టేషన్

లెనిన్‌గ్రాడ్‌లో హైడ్రాలిక్ టర్బయిన్‌ల తయారీ

మాస్కో, సెప్టె 11

భారత దేశంలోని మెట్టూరు ట్యూనల్ పవర్ స్టేషన్‌కయి లెనిన్‌గ్రాడ్‌లో నిర్మింపబడిన హైడ్రాలిక్ టర్బయిన్‌లు ఓడద్వారాచేయడానికి 25 రైల్ కార్లు వాడబడుతాయని టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ టైపిన్ నల్లసముద్రపు రేవు ఒడెస్సాకు తీసుకొని పోబడి అక్కడి నుండి మద్రాసుకు సముద్రము మీద పంపబడుతుంది.

మెట్టూర్ పవర్ స్టేషన్‌కయి మొత్తం నాల్గు టర్బయిన్‌ల రప్పాన్ని నిర్మించినది.

శోభకృత్ సం॥ భాద్రపద బ॥ దశమి రా 1-48 అర్ధరాత్రి 8-7 రా వ 8-8 మొ: 4-38 వరకు (శాలివాహన శకము: 21-6-1865) 12-9-1968 గురువారము

> "విను పాంసూదకముల చాడ్పున జతు కాష్ఠముల భంగి భూతంబులకున్ మను జేంద్రి కలుగుఁ బొందా పని నన్యోన్య సమధీన భావము గలదే."
>
> — భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

12 సెప్టెంబరు 1968

గురువారము

మన రాష్ట్రంలో పరిశ్రమలు

—(o)—

రాష్ట్ర ప్రభుత్వచే భారీ పరిశ్రమల విషయమున నియమితమైన స్థాయీ సలహా సంఘపు ప్రథమ సమావేశము యిటీవల జరిగినది; యీస్థాయీ సలహా సంఘములో సభ్యులైన రాష్ట్ర ఆర్థికమంత్రి, పరిశ్రమల మంత్రి, ఆర్థిక శాఖ, పరిశ్రమల శాఖ కార్యదర్శులు తదితర అనధికార ప్రముఖులు ప్రథమ సమావేశములో పాల్గొని రాష్ట్ర పారిశ్రామిక పరిస్థితిని గురించి, ప్రగతిని గూర్చి చర్చలు జరిపినారు. మన రాష్ట్రములో పెద్ద తరహా పరిశ్రమలస్థాపన, అభివృద్ధికొరకు నియమితమైన స్థాయీ సలహా సంఘమునకు ప్రారంభము జరుపుచు అధ్యక్షతవహించిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వము శీఘ్ర పారిశ్రామిక ప్రగతిపట్ల గట్టి పట్టుదలను కలిగి యున్నదని చెప్పినారు. పరిశ్రమల విషయమున యేర్పాటయిన స్థాయీ సలహా సంఘపు మొదటి సమావేశము నందు రెండుఉపసంఘాలు నియమితమైనవి; ఒక ఉప సంఘానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి అధ్యక్షులు; మరొకదానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి అధ్యక్షులుగలరు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పెద్దతరహా పరిశ్రమల స్థాపన కొరకు పెట్టుబడిని ఆకర్షించడానికి, పారిశ్రామిక అభివృద్ధికి అనువుగా ప్రభుత్వ యంత్రాంగమును మార్చడానికి అవసరమైన చర్యలను పరిశ్రమల మంత్రి అధ్యక్షతన నియమితమైన ఉపసంఘము రూపొందించగలదు. ఈ ఉప సంఘము తననివేదికను యీనెల చివరి వరకు సమర్పించ గలదని తెలియుచున్నది.

ఇక ఆర్థికమంత్రి అధ్యక్షతన నియమితమైన రెండవ ఉప సంఘము రాష్ట్రప్రభుత్వమునకు సంబంధించిన పరిశ్రమల విషయమున పరిశీలనలు జరుపగలదు; అంతేగాక మైనింగ్ కార్పొరేషన్, చిన్న తరహా పరిశ్రమల కార్పొరేషన్, పరిశ్రమలకార్పొరేషన్ వంటి సంస్థల పని విధానాన్ని గూడ యీఉపసంఘము సమీక్షించి, యీ కార్పొరేషనులు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కొరకు పటిష్ఠముగా నిర్వహించ వలసిన పాత్రను గురించి సూచనలు చేయగలదు. రాష్ట్ర ప్రభుత్వము మన రాష్ట్రములో పెద్దతరహా పరిశ్రమల స్థాపన కొరకు ఒక స్థాయీ సలహాసంఘమును స్థాపించుట సమంజసముగానే యున్నది; అయితే యీ స్థాయీ సలహాసంఘము, రెండు ఉపసంఘాలు యెంతవరకు మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఉపయుక్తము కాగలవో, యివి యెంతవరకు ప్రయోజనకరము కాగలవో వేచి చూడవలసి యుండును. నిజానికి స్థాయీ సలహా సంఘము, ఉప సంఘాలు సాధించవలసినది చాల ఉన్నది.

ఇంతవరకు పరిశ్రమల స్థాపన కొరకు రాష్ట్ర ప్రభుత్వము మంజూరు చేసిన లైసెన్సును సక్రమముగా వినియోగము కాలేదని, లైసెన్సులు పొందిన వారు చాలమంది జాప్యము చేయుచున్నారని. పరిశ్రమల స్థాపనకు పూనుకొనడము లేదని తెలియుచున్నది. అట్టి వారి లైసెన్సులను రద్దు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమునకు పరిశ్రమల స్థాయీ సలహా సంఘము సలహా నిచ్చినది. అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రములో సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి ప్రయత్నించగలదని, పరిశ్రమల స్థాపనకొరకు ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు రెండును సమకట్టవలసి యున్నదని రాష్ట్రముఖ్యమంత్రి స్థాయీసలహాసంఘము మొదటి సమావేశములో అభిప్రాయపడినారు. ప్రభుత్వపు ఆర్థికవనరు పరిమితమైనవి గనుక ప్రైవేటు రంగము ముందుకు రావలెనని. పెట్టుబడిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించబడగలవని ముఖ్యమంత్రి అన్నారు. స్థాయీ సలహా సంఘము చర్చలో ఒకరు అన్నట్లు మన రాష్ట్రములో విద్యుచ్ఛక్తి తక్కువ; విద్యుచ్ఛక్తి ఖర్చులు యెక్కువ; అందుచేత పరిశ్రమల స్థాపన విషయములో పెట్టుబడిదారులు వెనుకముందు లాడుకున్నారు. పెద్ద తరహా భారీ పరిశ్రమల స్థాపనకుముందు అందుకు తగిన పారిశ్రామిక వాతావరణమును కల్పించుట, అవసరమైన ముడి సరుకులను సమకూర్చుకొనుట చాల ముఖ్యము. ఇందుకొరకు మొదట మనము చిన్నతరహా, మధ్యరకం పరిశ్రమలను విరివిగా స్థాపించవలసి యున్నది; యిది చాల ప్రధానమైనది పారిశ్రామికాభివృద్ధి విషయమునందు మనము పంజాబ్‌ను అనుసరించుట మిక్కిలి ప్రయోజనకరముగా నుండగలదు.

.....

సమితి విరాళాల కమిటి

భారతప్రతినిధికి అధ్యక్షత

న్యూయార్కు, సెప్టెం 11

సమితి విరాళాల కమిటి చైర్మెన్‌గా సమితిలోని భారతస్థిర ప్రతినిధి బి.ఎన్. చక్రవర్తి నేడు ఎన్నికయినాడు. ఈ కమిటీ సమితి బడ్జెట్‌కు సభ్యత్వదేశాలలో ఎవరెవరు ఎంత ఇవ్వాలో మదింపువేస్తుంది.

—....

సెప్టెం. 23 నాడు నగరానికి బెజవాడ గోపాలరెడ్డి రాక

హైద్రాబాద్, సెప్టెం 11

కామరాజ్ పథకం పురస్కరించుకొని రాజీనామా ఇచ్చిన సమాచార శ్రాడ్ కాంగ్రెసు మాజీ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సెప్టెంబరు 23 నాడు హైద్రాబాదుకు రానున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించి చేయడానికిగాను చేపట్టవలసిన పని విషయమై శ్రీ గోపాలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొట్టాపాటి బ్రహ్మయ్యలోపల ఇతర కాంగ్రెస్ వాదులతో ఇక్కడ చర్చలు జరుపుతారు.

ఆ తర్వాత ఆయన తమ స్వంత నియోజకవర్గానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితోకలిసి వెళ్తారు.

చేపలపై పరిశోధన

చెవులను బట్టి అవి ఏతరగతికి చెందినవో గుర్తించవచ్చు

ఢిల్లీ, సెప్టెం 11

బాల్టిక్ సముద్రములోని ప్రత్యేక ప్రాంతాలకు హెర్రింగ్ చేపల సమూహాలు ఆయా ఋతువుల్లో గుడ్లుపెట్టటానికి వచ్చినపుడు, అవు చేపలుపట్టే వారికి. ఇటు అపరిశ్రమకు చెందిన వారికి, చేపలు ఆహారముగా తినుకొనే వారికి ఈ ఋతువుకు ఎన్ని చేపలు అభివృద్ధియనే కుతూహలం కల్గుతుంది. అయితే ఈప్రశ్నకు సమాధానం ఇంతవరకూ నిర్దుష్టమైనది కాదు. కాని ఇకముందు మాత్రం ఇన్నిటన్నుల చేపలు లభించగలవని నిర్ధారణగా చెప్పొచ్చు. హెర్రింగ్ చేపలను గూర్చి సంపూర్ణముగా తెలుసుకొటానికి నేడు వింతైనవి, ఆశ్చర్య కరమైనవి అయిన నవీన సిద్ధాంతాలతో కూడిన ప్రయోగాలు చేయబోతున్నారు. హెర్రింగ్ చేపల తెవినిచూచి, అదేతరగతికి చెందినదో వెంటనే గుర్తుపట్టగల సూక్ష్మాతిసూక్ష్మదాన్ని మత్స్యశాఖకు చెందిన జీవశాస్త్రజ్ఞులు పాటిస్తూ భారీఎత్తున పరిశోధనలు చేస్తున్నారు.

స్కాండినేవియా, పోలియట్ యూనియన్, రెండు జర్మనీల మధ్యనున్న బాల్టిక్ సముద్రాన్నిగూర్చి క్షుణ్ణముగా తెలుసుకున్న వారికి, ఆ సముద్రంలోని వివిధ తరగతులకు చెందిన హెర్రింగ్ చేపలన్నీ రూపులోనూ, అలవాట్లలోనూ ఒకే విధముగా వుంటాయని తెలుసు. వీటిలో సముద్రములో ఉప్పునీట తక్కువగా ఉన్న ప్రాంతాల్లో సమూహాలుగా ఎక్కువగా నివసిస్తాయి. అక్కడ గ్రుడ్లుపెట్టాయి. మరో తరగతి ఎక్కడో దూరముగా సామాన్యంగా ఎవరూ వెళ్ళని ప్రదేశంలో ఏకాంతముగా గ్రుడ్లుపెట్టూ ఉంటాయి.

చాలాకాలముగా ఈ రెండు తరగతుల చేపలను చూపుమాత్రాన గుర్తుపట్టే సిద్ధాంతంకోసం మత్స్యశాఖకు చెందిన జీవశాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తున్నారు. కారణం దినదినాభివృద్ధి చెందుతున్న ప్రపంచ జనాభాకు కావలసిన ఆహారాన్ని పొందే మార్గాల్ని అన్వేషించటం శాస్త్రజ్ఞుల శుభసంకల్పాలపై వుంది. హెర్రింగ్ చేపలను ఆహారముగా ప్రపంచంలో చాలామంది వాడుతారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ఆహార సమస్య హెర్రింగ్ చేపకొంత వరకూ తీర్చగలదు. అందువలన ఈచేపలు సముద్రములో ఎప్పుడు, ఎక్కడ, అధికంగా లభిస్తాయో తెలుసుకొనటం మత్స్య పరిశ్రమలను అవసరం.

కీల్ నగరానికి చెందిన యువశాస్త్రజ్ఞుడు శ్రీ రాక్ ఈ సమస్యను పరిష్కరించటంలో విజయాన్ని పొందగలిగాడు. ఈయన ప్రయోగాల్ననుసరించి ఈ చేపల చెవిలో "ఓటోలిత్" అనబడే గూబరాయి వుంది. అది నీటిలో వాటి గమనానికి తోడ్పడుతూ వుంటుంది. ఈగూబరాయి హెర్రింగ్ చేపల వివిధ తరగతులకు వివిధ రకాలుగా వుంటుంది. దాన్ని పరిశీలించటము వలన ఆ చేప ఏ జాతికి చెందినదో వెంటనే పోల్చవచ్చు.

ఈ సత్యం వెల్లడవక ముందు శాస్త్రజ్ఞులు హెర్రింగ్ చేపలపై ఎన్నో ప్రయోగాలు తేశారు. వసంతలో గ్రుడ్లుపెట్టే హెర్రింగులకు, శిశిరంలో గ్రుడ్లుపెట్టే హెర్రింగులకు వెన్నుపూసలో వ్యత్యాసముంటుందని కనుగొన్నాడు. ఇతడీ దిన్ని ఆచరణలో పెట్టి ఆయా చేపలను గుర్తుపట్టడము కష్టమేమరి. ఇకపోగల ప్రపంచమంతటా జర్మన్ యువశాస్త్రజ్ఞుడయిన శ్రీ రాక్ సిద్ధాంతాన్ననుసరిస్తారు, దీనివలన సముద్రములోని హెర్రింగ్ గూళ్ళలో ఏ తరగతి హెర్రింగులు నివసిస్తున్నాయో, అవి వసంత కాలములో లేదా శిశిరములో గ్రుడ్లు పెట్టేవో తెలుసుకోవచ్చు. అంతేకాదు ఆ ఋతువులో ఎన్ని చేపలు లభించగలవో గూడా ముందుగానే అంచనా వేయవచ్చు.

జర్మన్ ప్రజలకు ముఖ్య ఆహారమైన హెర్రింగు చేపల సమూహాన్ని విపులముగా తెలుసుకోవటానికి ఆయా జీవశాస్త్రజ్ఞులు ఇంకా కృషి చేస్తూనే వున్నారు. (యు.పి.యస్.)

—....

అరిపల్లి గ్రామీణ వలంటీర్ల కృషి

కరీంనగర్, సెప్టెంబరు 11

కరీంనగర్ పంచాయతీ సమితిలోని అరిపల్లి గ్రామ రక్షణ లేబరు బ్యారుకుకు చెందిన 80 మంది వలంటీర్లు వంట కాల్వను మరమ్మతు పనిని చేపట్టారు. 560 రూపాయలు విలువచేసే పనిచేసి ఏడు ఫర్లాంగుల దూరం వరకు పూర్తిచేశారు. ఈ కాల్వను పూర్తిగా మరమ్మతుచేసిన తర్వాత ఆదనముగా 15 ఎకరాల భూమి దాని క్రింద సేద్యం చేయబడగలదు.

అంతేకాకుండా అరిపల్లి గ్రామీణ వలంటీర్ దళం కృషివల్ల 400 ఎకరాల తరి భూమి జపాన్ పద్ధతి క్రిందికి తీసుకరాబడింది. ఈ సంవత్సరం ఆగస్టు నెలలో 100 పద్మి ఎరువు మొక్కలు వేశారు.

—....

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధుల పరిస్థితి

జనరల్ అసెంబ్లీకి తీర్మాన ప్రతిపాదన రాజ్యాలలో ఇండియా

న్యూయార్కు, సెప్టెం 11

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధులపై జరుగుతున్న అత్యాచారాల సమితి జనరల్ అసెంబ్లీలో చర్చించాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించే రాజ్యాలలో ఇండియాగూడా కలదు.

గత శుక్రవారంనాడు ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు 13 ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఎజెండాలో చేర్చాలని ప్రతిపాదించాయి. అప్పటి వరకు భారత ప్రభుత్వం ఈ తీర్మానానికి తన ఆమోదాన్ని తెలుపలేదు.

ఇల్లెందు కాలరీస్‌లో ప్రమాదం

ఇద్దరి మృతి, మరో ఇద్దరి పరిస్థితికి ఆందోళన కరం

కొత్తగూడెం, సెప్టెం 11

నిన్న ఇల్లెందు కాలరీస్‌లో పైభాగం కొంత కూలిపడటంవల్ల మోహన్ రావు అను షాట్ ఫైరర్ యర్రియ్య అను గాంగ్‌మజ్దూర్ చనిపోయారు. గాయపడిన మరో ఇద్దరిస్థితి ఆందోళన కరంగా ఉన్నది.

—....

గాజాలో యునైటెడ్ నేషన్స్ అత్యవసర సైన్యం

మరాఠీ దళం స్థానే డోగ్రాల దళం

న్యూఢిల్లీ, సెప్టెం 11

గాజాలో యునైటెడ్ నేషన్స్ అత్యవసర సైనికదళంలో పనిచేస్తున్న భారతసైనిక సిబ్బందిలో రెండవ మరాఠీదళం స్థానే డోగ్రా రెజిమెంటుకు చెందిన 9వ దళం పనిచేస్తుంది. ఈమార్పు 1963 అక్టోబరులో జరుగుతుంది. తొలిఇట్టు 1963 అక్టోబరు 12వ తేదీన బొంబాయినుంచి విమానంలో బయలుదేరి వెళ్ళుతుంది. మిగిలిన వారుఅక్టోబరు 22వ తేదీన నౌకలో బయలుదేరి వెళుతారు.

గాజాలోని మరాఠాదళం 1963 నవంబరు నెల మూడవ వారంలో భారతదేశానికి తిరిగి వస్తుంది.

అణ్వాస్త్ర నిషేధ ఒప్పందం: చైనా నైరాశ్యం

అణ్వస్త్రాల సంపూర్ణ నిషేధం, సమూల నిర్మూలన సమస్యలను చర్చించేందుకు ప్రపంచ దేశాలన్నింటి ప్రభుత్వాధినేతలసమావేశం ఏర్పాటుచేయాలని చైనా ప్రచారం చేస్తున్న ప్రతిపాదనలు చైనా పచ్చిమోసకారితనానికి మచ్చుతునకలు. చైనా అన్నిదేశాలకు పంపిన ఆ ప్రతిపాదనలు, వివరణ రేఖనూ సునిశితంగా పరిశీలిస్తే చైనా అసలు నిసలు ఉద్దేశ్యం బయట పడుతుంది.

ఆ ప్రతిపాదనల లేఖకు అనుబంధముగా జతచేసిన చైనా ప్రభుత్వ ప్రకటనలో వింత పదజాలం వాడుక చేయబడింది. "ప్రపంచంలోని శాంతిప్రియుల కోర్కెలు .... " "ప్రపంచ రక్షణకోసం ప్రపంచ ప్రజల శాంతత్రియం" వగైరా వగైరా, శాంతికాముక దేశాలు, శాంతికాముక ప్రజలు అణ్యుద్ధ ఘోర పరిణామాల నుంచి తమ్ము రక్షించవల్సిందిగా "శాంతిప్రియ" చైనా ప్రభుత్వాన్ని ఎప్పుడు వేడుకున్నారు? ఈ విధమైన కపటవచనాలతో చైనా ప్రభుత్వం యెవరిని మోసం చేయాలనుకుంటోంది? చైనా ప్రజలనా, బయట ప్రపంచాన్నా? తన ప్రజలను మోసంచేస్తే చేయగలదు.

ఈ ఎత్తు బయట పారుతుందనుకోడము కేవలం ఆత్మవంచన. బయట ప్రపంచం చైనా ఎత్తుగడలకు మోసపోయేటంత స్థితికి రాలేదు.

అసందర్భమైన రకరకాల వాదనలను కలగాపులగం చేసి అసలు సమస్య తెలియకుండా గజిబిజిచేయడం చైనా ప్రచారక ఆయుధాలలో ఒకటి. మాస్కోలో సంతకాలుజరిగిన అణ్వస్త్ర నిషేధపు ఒప్పందాన్ని దుయ్యబట్టడానికి చైనా యీ ఆయుధాన్ని ప్రయోగించింది. ఆ ప్రతిపాదనల లేఖ, ప్రభుత్వ వివరణ విషయం తెలియని వారిని తేలికగా చైనామోసానికి గురిచేసేట్లుగా వున్నాయి.

ప్రపంచం, అణ్వాయుధాలు గల దేశాలు సైతం అణ్యుద్ధాన్ని కోరడం లేదు. అట్టి యుద్ధంవల్ల ఘోరాతిఘోరమైన విపత్పరిణామాలు అన్ని దేశాలకు ఆరిక్షే. అణ్వాయుధాలతో సహా నిరాయుధీకరణ అవసరాన్ని అన్ని దేశాలు అంగీకరించాయి. అణ్వస్త్ర సంపద గల దేశాల మధ్య పరస్పర భయ సందేహాలే ఇంతవరకూ ఆ ఒప్పందం కుదరకుండా అడ్డు తగిలాయి. ఆలోపున వివిధ దేశాలు జరిపిన అణ్వస్త్ర పాటవపరీక్షల ఫలితంగా వాతావరణమంతా కలుషితమై ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన కోట్లాది అమాయక ప్రజలు యమయాతనలకు గురైనారు. ఈ పాటవ పరీక్షలను వెంటనే నిలుపుదలయకపోతే నిరాయుధీకరణ సమస్యపై యిప్పుడు కొనసాగుతున్న సంభాషణలు ఫలప్రదమైనా ప్రయోజనం లేదు. ఎందుకంటే నిరాయుధీకరణ ఒప్పందంకుదిరేనాటికి అణ్వస్త్ర పాటవ పరీక్షల ఫలితంగా వెలువడే అణు రజోపాతం ప్రపంచానికి తీరని నష్టం కలిగిస్తుంది.

సమితి తీర్మానాలు

ప్రపంచంలోకల్లా అతిపెద్ద సైన్యం కలిగిన దేశం చైనా. అంతసైన్యాన్ని పుంచుకొనానికీ, అణ్వస్త్రాలను సేకరించడానికీ చేస్తున్న ప్రయత్నాలను కప్పిపుచ్చుకోడానికి చైనా ఒకప్రచారపు యెత్తుగడ. ఈ విషయాలన్నింటినీ సమితి లోగడే చర్చించి సంప్రతింపులు కొనసాగించింది. ఇప్పుడు చైనా ప్రతిపాదించిన అణ్వస్త్ర నిషేధం, అణువిజ్ఞాన ప్రచార నిషేధం, అణు రహిత మండళ్ళయేర్పాటు మొదలైన వాటిపై సమితి లోగడే తీర్మానాలు చేసింది. అణ్వస్త్ర నిషేధానికి ఒక సమావేశాన్ని యేర్పాటు చేయాలని కూడా సమితి తీర్మానించింది. అణ్వస్త్రాలను, అంతకంటె శక్తిమంతమైన ఆయుధాలను వాడుకచేయడం సమితి నిబంధనలనుల్లంఘించినట్లేననికూడా ప్రకటించబడింది.

అణ్వస్త్రాల వాడకాన్ని నిషేధించే ఒప్పందం కుదుర్చుకునేందుకు ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయడం పట్ల వివిధ ప్రభుత్వాల అభిప్రాయాలేమిటో తెలుసుకోవలసిందని యీ తీర్మానంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని కోరారు. చైనా పంపిన లేఖలో పేర్కొనబడిన వివిధ ప్రతిపాదనలకు ప్రపంచ దేశాలన్నీ సుముఖంగానే వున్నాయి కాబట్టి, చైనా సూచించినట్లుగా, సర్వదేశసభ ఏర్పాటు చేయడంవల్ల ఫలితం వుండబోదు.

నిరాయుధీకరణకు చైనా వ్యతిరేకం

సార్వత్రిక నిరాయుధీకరణను గురించిన ప్రస్తావన చైనాలేఖలో ఏమీ లేనేలేదు. ప్రపంచంలో శాంతిరక్షణకు అణ్వస్త్రాలను నిషేధించడమేగాకు డా పూర్తి నిరాయుధీకరణ కూడా అవసరమే. సార్వత్రిక నిరాయుధీకరణపై చైనా అభిప్రాయాలేమిటో అందరికీ తెలిసినవే. ప్రపంచ దేశాలలో చైనాకు పెద్దు సేనా బలం వుంది. చైనా సైనిక దళంలో దాదాపు 30 లక్షల మంది తర్ఫీదు పొందిన సైనికులున్నారు. వీరికి తోడు, మరో 10 కోట్ల ప్రజాసైన్యం వుంది. యుద్ధము అనివార్యమని చైనా నమ్ముతోంది కాబట్టి, పూర్తి నిరాయుధీకరణకు చైనా అంగీకరించకపోవడం అదియానే అవుతుంది.

వ్యక్తిరాజ్యసమితి నిరాయుధీకరణ వ్యవహార సంఘాన్ని నియమించింది. అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ ఒప్పందం కుదుర్చుకునేందుకు సర్వులూ అంగీకార యోగ్యంగా వుండే ఒక ముసాయిదాను రూపొందించేందుకు సంప్రదింపుల సంఘం 1962 మార్చిను చివరివాలో సమావేశమౌతూ కృషి చేస్తోంది. కృషికొంత ముందుకు సాగింది.

సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ హఠాత్తుగా జరిగిపోయేది కాదు. అది కాలక్రమేణా దశలవారీగాజరుగ

(చివరిపేజీ చూడుడు)

ప్రపంచ దేశాలలో జనాభా సమస్యలశాస్త్రీయపరిశోధన

అమెరికా పరిశీలన వివరాలు

వాషింగ్టన్, సెప్టెం 11

స్వతంత్రప్రపంచ దేశాలలోజనాభా పెరుగుదల, కుటుంబ నియంత్రణ సమస్యలను గురించి జర్గుతున్న శాస్త్రీయ పరిశీలనలను గురించినవివరాలను అమెరికా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇట్లా పరిశోధనలు జరుపుతున్న తున్న దేశాలలో ఇండియా పాకిస్తానులు కూడా ఉన్నవి.

సోమవారంనాడు విడుదల చేయబడిన ఈ నివేదికలో గత డిసెంబరు ఒకటవ తేదీన విడుదల చేసిన నివేదికలోని అంశాలను ఇప్పటి వరకు సవరించటం జరిగింది. కుటుంబ నియంత్రణకు అనుకూలముగాగాని వ్యతిరేకముగా గాని ఈ నివేదికలో ఏమీచెప్పటం జరగలేదు. ఈ సమస్యల మీద ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న శాస్త్రీయ పరిశోధనలు "వాస్తవికమైనవి" అనీ, అయితే "సంతాన క్రియగురించిన వివరాలను ఆధునిక పద్ధతుల్లో అర్థం చేసుకోటానికి జరగవలసింది చాల ఉన్నది" అనీ అమెరికా జాతీయ ప్రజారోగ్య సంస్థ వారు జరిపిన ఈపరిశీలన (సర్వే)లో పేర్కొనబడింది.

ఈయేడు 51,84,208 డాలర్ల వ్యయంతో నిర్వహించబడుతున్న 760 వివిధ పరిశోధన పథకాలను ఈ నివేదిక పేర్కొన్నది. ఈ ధనంలో చాలభాగం దేశంలో పరిశీలనల నిమిత్తము అమెరికన్ సంస్థలు చేకూర్చినవి. అయితే బ్రిటన్, ఐరోపా, జపాను, ఇండియాలలోని పరిశోధన శాలల్లో కూడా ముఖ్యమైన కృషి జరిగింది. విదేశాల్లో జరిగే కృషికి స్థానిక ధనమూ, అమెరికా ధనమూ కూడా లభింపచేయబడింది.

కమ్యూనిస్టు దేశాలలో కుటుంబ నియంత్రణం పరిశోధనలను గురించి ఈ నివేదిక ప్రస్తావించలేదు.

"సంతానోత్పత్తిని గురించిన మూల పరిశోధన, కుటుంబ నియంత్రణ గురించిన మూల పరిశోధన చాల వరకు ఒకటేనని ఈ నివేదిక పీఠికలో తెలుపబడింది. సంతానోత్పత్తిని గురించిన ఎంతబాగా తెలిస్తే దాని నిరోధానికి మార్గం అంతగా తెలుస్తుందని కూడా ఇందులో ఉన్నది.

ఈ నాడు జరుగుతున్న కొత్త కొత్త పరిశోధనలవల్ల పురుషులలో సంతోత్పత్తినీ, స్త్రీలలో గర్భోత్పత్తినీ మరి తమర్థంగా నిరోధించగల మందులు తయారు కాగల అవకాశం కనపడుతున్నదని ఈ నివేదికలో తెలుపబడింది.

అయితే, ఈరకం సంతోత్పత్తి నిరోధక ఔషధాలు ముందుతరాల వారిలో అవగుణాలు కల్గించే ప్రమాదం ఉన్నదని ఈ నివేదిక హెచ్చరిస్తున్నది. ఈ ప్రక్రియ అతిస్వల్పం అయినప్పటికీ జనాభాలో ఎక్కువమంది దీనిని వాడినప్పుడు ఏకమేణా అదొక తీవ్ర ప్రజారోగ్య సమస్యగా పరిణమించవచ్చును అని అందులో వివరించబడింది.

ఇప్పుడు ఉపయోగంములోఉన్న గర్భ నిరోధక సాధనాలు జనాభా నియంత్రణను సాధించవచ్చునవీ, అయితే సమాజంలో పలువర్గాల వారికి ఇవి అంగీకారం కావనీ అందులో పేర్కొన్నారు.

—.....

రాష్ట్రపేడ్ యూనియన్ కాంగ్రెస్ ఎన్నికలు

హైద్రాబాద్, సెప్టెం 11

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ సర్వసభ్య సమావేశం, వార్షిక యెన్నికలు అక్టోబరు 2వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీభవన్ ప్రకాశంహాలులో జరుగుతుంది.

అతివేగంగా చదవటం వల్ల లాభాలు

డసల్‌డర్ఫ్, సెప్టెం 11

పశ్చిమ ఐరోపాఖండంలో నిరక్షరాస్యతనేది మచ్చుకుగూడా కన్పించదు. ముఖ్యంగా పశ్చిమ జర్మనీ జనాభాలో నేడు నిరక్షరాస్యత ఒక శాతంగూడా లేదు. అయితే పారిశ్రామికంగా సమాజము దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆధునిక కాలములో ప్రతి ఒక్కరూ చదువవలసిన దెంతోవుంది. వేగముతో చదవటం అలవర్చుకున్నప్పుడే మానవుడే అతివేగంతో పురోగమిస్తున్న విజ్ఞానాన్ని అందుకోగల్గుతాడు. కాని మానవుడు అలా చేయగల్గుతున్నాడా అన్నది ప్రశ్న. దానికి సమాధానము పొందటానికో అన్నట్లు ఈ మధ్య జర్మన్ స



హైదరాబాద్-ఎ

శుక్రవారం సెప్టెంబరు 13

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 ఆం॥వా॥, 6-45 భక్తి రంజని: తీర్థుల వారి దివ్యక్షేత్రకల్యాణ తరంగాలు, 6-55 సూక్తి ముక్తావళి ఖురాన్ - ఇ - షెరీఫ్, 7-00 తె॥వా॥ 7-15 గాంధీ మార్గము, 7-30 వయొలిన్: నిలయవిద్యాంసుడు, 7-45 ఎస్. ఎ. మహద్‌కర్: ఖయాల్, 8 00 ఆం॥వా॥, 8-15 దేశభక్తి పాటలు: వివరంత, బృందము, 8-30 వి. సరస్వతి: వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 వనితా వాణి (విజయవాడనుండి రిలే), 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-10 ఉ॥వా॥, 2-30 ప్రసార సమాప్తి.

మొయినుద్దౌలా గోల్డ్‌కప్

ఆహ్వాన టోర్నమెంట్

2-10-1963 నుండి 20-10-63 వరకు జరుగును. ఈ టోర్నమెంటులో దేశంలో నిపుణులైన సంస్థలు అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాతీ స్పోర్ట్స్ క్లబ్ మరియు బయట ప్రాంతపు 2 జట్లు పాల్గొనుచున్నవి.

ఎక్కువ టెండర్ చేయుటకుగాను ఎంట్రీరుసుము వసూలుకై వెస్టరన్ గ్యాలరీకి హక్కునిచ్చుటకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించింది. అభిలాషగల వ్యక్తులనుండి వారు యివ్వదలచిన పైకం పేర్కొనుచు దరఖాస్తులు 15-9-63 లోపున కోరబడుచున్నవి.

ఇతర వివరములను దిగువ సంతకం చేసిన వారినుండి పనిరోజులలో ఉ॥ 9-30 నుండి 10-30, సా॥ 5-30 నుండి 6-30 మధ్యన పొందవచ్చును.

గౌరవ కార్యదర్శి
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్
పత్తేమైదాన్, హైదరాబాద్
ఫోన్: 32518

నెర్వొటాల్

వళముల బలహీనతకును, పక్షపాటుకును రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.
8 ఔన్సుల సీసా రు. 5-75
పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసా మందు ఉచితముగా ఇవ్వబడును. త్వరపడి ఇంగ్లీషులో వ్రాయండి.

Bengal Chikitsa Kendra
P. O. Lal Bagh [Gaya]

వేటి రాత్రి నేటి రాత్రి

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ వారి: భీష్మ [తెలుగు]

నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

రాకపోకలు

పరిణాళిక, పంచాయతీ శాఖల మంత్రి డా॥ ఎమ్. చెన్నారెడ్డి సెప్టెంబరు 19వ తేదీ ఉదయం 8-30 గంటలకు సూర్యాపేట వెళ్తారు. తిరిగి ఆదేరోజు రాత్రి 8-30 గంటలకు హైదరాబాదు చేరుకుంటారు.

లెఫ్టినెంట్ జనరల్ జ్ఞాని

యెమెన్‌లో సమితి పరిశీలక బృంద అధ్యక్షుడిగా నియామకం

న్యూయార్కు, సెప్టెం 11

యెమెన్‌లో సమితి పరిశీలక బృంద కమాండరుగా లెఫ్టినెంటు జనరల్ పి. ఎస్. జ్ఞాని నియమింపబడినారు. వీరు ఇప్పటివరకు మధ్య పాశ్చాత్యంలో సమితి అత్యవసరదళ కమాండరుగా పనిచేశారు. లెఫ్టినెంటు జనరల్ జ్ఞాని నవంబరు 4వ తేదీ వరకు ఈ పదవిలో ఉంటారు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 3-15 ప్రస్తుతాంశము, 6-20 మరాటీ శ్రోతలకు, 7-00 తె॥వా॥, 7-15 గాంధీపథ్ (హిందీ), 7-45 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాసునుండి రిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 భూదాన్ రూపకము (విజయవాడనుండి రిలే), 10-00 ఎస్. ఎ. మహద్‌కర్: ఖయాల్, 10-30 ఆం॥వా॥, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12 10 కరదీపిక, 2-00 వాతావరణ సూచన, వేణువు, క్లారినెట్: నిలయ విద్వాంసులు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము రచన: భాష్యం పార్థసారథి: జి. కుందు, వి. శశిరేఖ, ఎమ్. హైమవతి, కె. వసంత్‌కుమార్, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 10-00 వి. సరస్వతి: వీణ, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం॥వా॥, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15 గాంధీమార్గము, 7-30 కె. ఎల్. కాశీనాథశాస్త్రి, కె. వి. రాజ అయ్యంగార్: వయొలిన్ యుగళం, 8-00 ఆం॥వా॥, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు అభయ మంత్రదాతలు: వివేకానందుడు ప్రసంగం వి. వెంకటేశ్వర్లు కథానిక, 12-10 భారతదేశం-చైనా హెచ్చరిక, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామీణ రేడియో గోష్ఠి, ఎరువుల సరఫరా-సహకార పద్ధతి, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (హైదరాబాదునుండి రిలే), 7-45 సంగీతకచేరీ (మద్రాసునుండి రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం॥వా॥, 9-15 భారత్-చైనా భూతం, 9-25 స్వరలహరి, 9-30 భూదాన్ రూపకము, 10-00 ప్రకటింపబడును, 10-30 ఆం॥వా॥, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

పరిపాలనా వ్యవహారాలలో సమన్వయ సాధన

పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశములో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖ, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖల మధ్య పరిపాలనా వ్యవహారాల సమన్వయ సాధన అతిముఖ్యమైన విషయమని ఇదు నిమిత్తం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయివరకు అన్నిస్థాయిలలోనూ పాలకోద్యోగుల విధులు, బాధ్యతలు సుస్పష్టంగా నిర్దేశిస్తూ ఒక పద్ధతి రూపొందించవలసి ఉన్నదనీ కేంద్ర సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే పార్లమెంటుసభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశములో విలేకరులకు అన్నారు. కిందటి నెలలో శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోత్సవము జరిపిన రాష్ట్రీయ వ్యవసాయ, సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవహారాల శాఖల మంత్రుల సంయుక్త సమావేశము చేసిన ప్రధానమైన సిఫార్సులను గురించి ఈ సమావేశములో చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీరాంసుభాగ్ సింగ్ హాజరయ్యారు. ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వ్యవసాయోత్పత్తి, వివిధ స్థాయిలలో వ్యవసాయోత్పత్తి కార్యక్రమాల సమన్వయాలను గురించి వివిధ విషయాలు వివరించారు.

అన్నిస్థాయిలలోనూ మొత్తము పరిపాలనా వ్యవస్థలో సమన్వయము సాధించేందుకు గట్టి చర్యలు సూచించే నిమిత్తము డా॥ రామ్‌సుభాగ్ సింగ్ నాయకత్వాన నిర్వహణ బృందము ఏర్పాటును గురించి శ్రీ ఎస్. కె. డే ప్రస్తావిస్తూ ఈ నిర్వహణ బృందము నివేదిక ఈమాసాంతంలోగా అందగలదని ఆశించబడుతోందని అన్నారు. ఎకరానికి సరిగ్గా ఎంత పంట దండుతోందో లెక్కగట్టడానికి పంటకోత ప్రయోగాలు నిర్వహించే గణాంక సంస్థ నొకదానిని ఎలా రూపొందించాలా అని ప్రణాళికా సంఘం, కేంద్ర సమాజాభివృద్ధి, వ్యవసాయమంత్రిత్వ శాఖలు శ్రద్ధగా పరిశీలిస్తున్నాయనీ ముందు ఈ సంవత్సరము ఒక జిల్లాలో ఈ కార్యక్రమము ప్రారంభించి, అక్కడ గణించిన అనుభవము ప్రాతిపదికగా ఈ కార్యక్రమాన్ని దేశములో అన్ని ప్రాంతాలకు విస్తరింపచెయ్యడము జరుగుతుందనీ శ్రీ డే తెలియజేశారు.

పర్ది తాలూకాలో ఆహార సత్యాగ్రహం

గుజరాత్ పి. ఎస్. పి. చైర్‌మెన్‌తో సహా 17 గురి అరెస్టు

పర్ది, సెప్టెం 11

పర్ది తాలూకా దుమ్‌లావ్ వద్ద జరిగిన ఆహార సత్యాగ్రహంలో 20 వేల మంది పాల్గొన్నారు. ఇందులో తొమ్మిది వేల మంది ఆదిమవాసులు కలరు. పోలీసులు గుజరాత్ పి. ఎస్. పి. చైర్‌మెన్ ఈశ్వర్‌లాల్ ఛోటుభాయి దేశాయిని మరో 17 మందిని అరెస్టు చేశారు. వీరు నాల్గు గంటలు నిర్బంధంలో ఉంచబడిన తర్వాత విడుదల చేయబడినారు.

దేశాయి కొంత మంది పి. ఎస్. పి. సత్యాగ్రహులు ఎద్దులు, నాగళ్లను తీసుకొని పచ్చిక బయళ్లలో ప్రవేశించారు. వీరిని ప్రదర్శకులు ఆహ్వానించి అచ్చట ఉన్న ఐదువందల పోలీసుల లెక్కచేయక పచ్చికబయలులో ప్రవేశించారు.

ఈ సత్యాగ్రహం పచ్చికబయళ్లను సేద్యపు భూముగా మార్చాని ప్రారంభించబడింది.

కుటుంబ నియంత్రణ సంఘం ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెం 11

రాష్ట్రీకుటుంబనియంత్రణ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం లేగంపేటలోని కుటుంబసంక్షేమ పనివారల శిక్షణ కేంద్రంలో శ్రీమతి ప్రేమలతా గుప్త అధ్యక్షతన జరిగినది.

కార్యదర్శి శ్రీమతి సులోచనా నరోత్తమరెడ్డి సమర్పించిన 1962-63 సంవత్సరపు కార్యకలాపాల వార్షిక నివేదికను ఈ సమావేశం సగ్రీవంగా ఆమోదించింది.

వచ్చే సంవత్సరానికిగాను శ్రీమతి ప్రేమలతా గుప్త సగ్రీవంగా ఈ సంఘం అధ్యక్ష పదవికి ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యులు: లెఫ్టినెంట్ కర్నల్ కె. ఎస్. వాగ్గే, డాక్టరు (శ్రీమతి నందినీ గాంధీ (ఉపాధ్యక్షులు), శ్రీమతి సులోచనా నరోత్తమరెడ్డి (కార్యదర్శి, జయచంద్ లాహోటీ (సహాయ కార్యదర్శి); డాక్టర్ రమేష్ గాంధీ (కోశాధికారి, గవర్నింగు బాడీకి ఈ కింది సభ్యులు ఎన్నికైనారు: డాక్టరు ఎ. కె. పా, పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, ప్రొఫెసరు జి. ఎస్. జాన్, శ్రీ ఆర్. డి. పా, శ్రీమతి సి. సరస్వతరావు, శ్రీమతి భాగ్యనగర్‌లక్ష్మీ బాయి, కుమారి డి. రాధాకృష్ణన్.

స్వర్ణనియంత్రణ నిబంధనలు మార్చాలి

అఖిల భారత శిల్పసారిశ్రామిక సంఘ సమావేశం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 11

న్యూఢిల్లీ విశ్వకర్మ మందిరం హాలులో మధ్యప్రదేశ్ మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ కన్నయాలాల్ వైద్య అడ్వొకేట్) అధ్యక్షతన అఖిల భారత శిల్పసారిశ్రామిక సంఘ సమావేశము జరిగినది.

మహాసభను ప్రారంభిస్తూ శిల్పసారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నలబాటి, సంఘము యింతవరకు స్వర్ణకారులకు చేసిన కృషిని వివరించి, దేశసమైక్యతకు ఆత్యయిక పరిస్థితిలో మన సంఘీయులు చేయవలసిన పారిశ్రామిక రంగమున బహుముఖ ప్రజ్ఞాధురీణతను స్పష్టీకరిస్తూ స్వర్ణకారుల సమస్యల శాంతియుతపద్ధతులపై జరగాలని విజ్ఞప్తి చేసిరి.

సభాధ్యక్షులు శ్రీ వైద్య సభికి భావాన్ని పెంపొందించుకొనాలని, జాతీయ భావాలతో శిల్పసమాజ్ వర్ధిల్లాలనీ చెప్పారు. పండిట్ దయానంద శర్మ, పండిట్ మక్ఖన్‌లాల్ ఆగోరా, సర్దార్ రాంసింగ్‌జీ, పరమానంద్ పాంచాల్ ప్రభృతులు సమాజమును ప్రస్తుతిస్తూ ప్రసంగించిరి.

స్వర్ణ నియంత్రణ రూల్సు మార్చాలనీ, 14 కేరట్ల బంగారంకంటె హెచ్చు కేరట్ల బంగారంతో-స్వర్ణవృత్తి చేసుకోడానికి లైసెన్స్‌లేకుండా అనుమతి నివ్వాలనీ, ప్రత్యామ్నాయ వృత్తులు, పరిశ్రమ రంగములో ప్రాధాన్యము కలిగించి దేశపారిశ్రామికాభివృద్ధికి దోహదం కలుగచేయాలని తీర్మానించిరి.

కార్యదర్శి శ్రీ రూపీకిషోర్ శర్మ అభివందనములతో సభ జయప్రదంగా ముగిసినది.

ట్రాంబే ఎరువుల కర్మాగారం

న్యూఢిల్లీ, సెప్టెం 11

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ట్రాంబే ఫెర్టిలైజర్ కర్మాగారం 1964 ఆగస్టులో ఉత్పత్తి ప్రారంభించగలదని నేడు రాజ్యసభలో భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

భారత - అమెరికా సహకార రాకెట్ ప్రయోగాలు

వర్జీనియా, సెప్టెం 11

ఇండియా, అమెరికా శాస్త్రజ్ఞులు కలిసి ఇక్కడ ఒక పరిశీలక రాకెట్టును జయప్రదంగా ప్రయోగించారు.

అయొనావరణములో విద్యుత్ ప్రవాహాలను పరీక్షించే నిమిత్తం ఈ రాకెట్ ను అంతరిక్షంలో ప్రయోగించారు.

"ఈక్వెటోరియల్ ఎలెక్ట్రోజెట్"ల స్వభావాన్ని పరిశీలించటానికి ఈ రెండు దేశాల శాస్త్రజ్ఞులు కలిసి తలపెట్టిన తొమ్మిది కార్యక్రమాలలో ఇది మొదటిది. ఈక్వెటోరియల్ జెట్సు అంటే అయొనావరణంలో అతి వేగంగా ప్రవహించే విద్యుత్ వాహాలు. భూ అయస్కాంత మధ్య రేఖకు పైన అయొనావరణంలో ఇవి ఉంటవి.

ఈ సంవత్సరం చివరలోనూ 1964 మొదట్లోనూ తిరువనంతపురం (కేరళ) దగ్గర తుంబా అనే చోట జరిపే పరిశీలనలకు ఉపయోగించే శాస్త్రపరికరాలను పరీక్షించటానికి సోమవారము నాటి ప్రయోగం జరిపారు.

సోమవారం నాటి ప్రయోగము బాగా జరిగిందని, 70 పౌనుల బరువుగల శాస్త్రపరికరాల నుంచి మంచి సమాచారం లభించిందని అమెరికా అంతరిక్ష విషయాల సంస్థ [నాసా] తెలిపింది.

"నైక్-ఎపాచీ" అనే రాకెట్ చేతనిటిని అయొనావరణంలోకి పంపారు. ఇవి తిరిగి వచ్చి అట్లాంటికు మహాసముద్రంలో ప్రయోగించినచోటు 188 కిలోమీటర్ల దూరంలో భూమి మీద పడినవి.

అంతర్ విశ్వవిద్యాలయ రేడియో నాటికల పోటీ

న్యూఢిల్లీ, సెప్టెం 11

ఇంతకుముందువలెనే ఆకాశవాణి ఈ సంవత్సరం గూడా అంతర్ విశ్వవిద్యాలయ రేడియో నాటికల పోటీ నిర్వహిస్తుంది. ఈ పోటీ విశ్వవిద్యాలయ విద్యార్థులకు పరిమితమై వుండి అన్ని ప్రాంతీయ భాషలు, యింగ్లీషులో వుంటుంది.

ఒక్కొక్కటి ఒక్కొక్క భాషలో ఒక్కొక్క నాటిక చొప్పున ప్రతి విశ్వవిద్యాలయ ఇష్టమైనన్ని భాషలలో నాటికలను పంపవచ్చును. విశ్వవిద్యాలయం తాలూకు నిజమైన విద్యార్థులు ఈ నాటికను స్వయముగా వ్రాసివుండాలి. నాటిక 30 నిముషాలకు మించి వుండరాదు.

హిందీ మాట్లాడే మండలంలో గాకుండా దానికి బయటగా వున్న విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థుల కొరకు హిందీలో అదనముగా మరో పోటీ నిర్వహించబడుతుంది. హిందీకూతృభాషగానట్టి విద్యార్థులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనవచ్చును. స్వయంగా హిందీలో వ్రాయబడిన నాటికనుగానీ, ప్రాంతీయ భాషలో వ్రాయబడినదాని హిందీ తర్జుమానుగాని వారు పంపవచ్చును.

సెప్టెంబరు 20 లోగా దగ్గరలో వున్న రేడియో కేంద్రానికి ఈ నాటికలను పంపాలి. ఈ పోటీకి సంబంధించిన వివరాలు గూడా ఈ కేంద్రాల వద్ద లభించగలవు.

1963-64లో రు. 11.38 కోట్ల ప్రత్తి దిగుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 11

రు. 11.38 కోట్ల విలువగల 190 వేల బేళ్ళ ప్రత్తి 1963-64లో దిగుమతి చేసుకోబడుతుంది.

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనూభాయిషా ఈ సమాచారాన్ని తెలిపారు. ప్రభుత్వ అన్ని ప్రధానవ్యవసాయ మరియు తేయాకు పంటలకు కనీస ధరల గ్యారంటీ ఇవ్వగలదని గూడా తెలిపారు. ఇది ప్రభుత్వ విధానమన్నారు.

పార్లమెంటు ముందు ఈ నెల 13 న ప్రదర్శనలు

ఆంధ్రప్రదేశ్ నుండి ఢిల్లీకి 550 మంది ప్రయాణం

హైదరాబాద్, సెప్టెం 11

ఈనెల 18న పార్లమెంటు ముందు జరిగే ప్రదర్శనలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 550 మంది ఢిల్లీ వెళ్ళారని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ తెలుపుతున్నది. వీరిలో 250 మంది హైదరాబాద్ నుండి ప్రధానముగా తెలంగాణా జిల్లాల నుండి వెళ్ళారు.

ఈనెల 18న కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటుకు సమర్పించే మహావిజ్ఞాపన పత్రంపై ఆంధ్రప్రదేశ్ నుండి 1428898 సంతకాలు సేకరించబడినవి.

మానవుడు-యంత్రాలు

మానవుడి పనులను యంత్రాలు చేసినా యంత్రాలు చేయటానికి మానవుడు కావాలి

డసల్‌డర్ఫ్, సెప్టెం 11

పరిశ్రమల్లో మానవులతో ప్రమేయంలేని యంత్రాలను ఉపయోగించటంవలన పారిశ్రామిక రంగంలో నవశకమే ప్రారంభమైందని చెప్పాలి. ఈ మధ్యనే పశ్చిమ జర్మనీలోని, సాంకేతిక పరికరాలను ఉత్పత్తిచేసే కర్మాగారంలో అన్నింటిని తనంతటతానుచేసుకుపోయే "డిల్లింగ్" యంత్రాన్ని నెలకొల్పారు. ఈ యంత్రం కావలసిన డిల్ పనిముట్లనుతనే ఎన్నుకుంటుంది. దాన్ని దాని స్థానంలో అమర్చుకుంటుంది. తనవిధులను నిర్వహించుతుంది. ఇటువంటివే ఆటోమాటిక్ యంత్రాలను ఇదివరకే పరిశ్రమల్లో నెలకొల్పటం జరిగింది. అయితే వీటివలన అంతగా లాభం లేదనేవాళ్లు, పై చెప్పిన కొత్త సిద్ధాంతం ఆర్థికంగా ఎంతో లాభము ఉంటుందని ఒప్పుకున్నారు. ఈసిద్ధాంతములో పైపు చేయబడిన సంకేతాల్ని, యంత్రంలో అమర్చుదారు. అంటే, ఎవరి ప్రమేయం లేకుండా యంత్రం తన విధులను నిర్వహిస్తుంది.

ఈ సిద్ధాంతాలవలన ఎక్కువ మంది శ్రామికులు అవసరం వుండదు. శ్రామికులను నియమించటంవలన, వారు ఎక్కువ శాలము పనిచేస్తే అలసిపోవటం, వారికి విరామం కావలసిరావటం, అందువలన ఉత్పత్తి తగ్గిపోవటం జరుగుతుంది. కానియంత్రాలు విసుగు, విరామం, అలుపు లేకుండా ఏకబిగిన పనిచేస్తూంటాయి. అయితే ఈ యంత్రాలు పనిచెయాలంటే సాంకేతికంగా శిక్షణ పొందిన నేర్పరులైన పనివారు కొందరు కావాలి. నేడు, ఆటోమాటిక్ యంత్రాలతో నిండివున్న పశ్చిమ జర్మనీ పరిశ్రమలో సుమారు పదివేలమంది పనిచేస్తున్నారు. కాని ఆ ఉద్యోగాల కోసం తగిన అర్హతలు కలవారెవ్వరూ రావటంలేదు.

ఏమైనా పశ్చిమ జర్మనీ, ప్రపంచ పోటీని తట్టుకోటానికి, తన ఉత్పత్తి ఖర్చును తగ్గించుకోటానికి కృషి చేస్తూనేవుంది.

(యు.పి.యస్.)

నెమలి పక్షుల సంరక్షణ

హైదరాబాదు, సెప్టెం 11

భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలకులకు భారత దేశపు జాతీయ పక్షి అయిన నెమలి పక్షులను ఎవరు నాశనం చేయకుండా రక్షించవలసిన ఆవశ్యకతను గూర్చి వ్రాతపూర్వకంగా తెలియజేసినట్లు తెలుస్తున్నది.

అన్ని రాష్ట్రాలలోనూ నెమలి పక్షులను తుపాకి పేటల నుండి సంరక్షించడం జరిగింది. ఇంకా నెమలి పక్షులను సంరక్షించే ప్రయత్నాలు జరగని రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ, ఏమైనా ఉన్నట్లయితే వారు వెంటనే యీ విషయంలో తగు చర్య తీసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

న్యూయార్కు వాసులను మైమరపించిన శాంతారావు నాట్య ప్రదర్శనం

న్యూయార్కు, సెప్టెం 11

శనివారం రాత్రి శాంతారావు బృందం ప్రదర్శించిన భరతనాట్యాన్ని సభాస్థలి అంతా నిండిపోయిన 8000 మంది ప్రేక్షకులు మిక్కిలి మెచ్చుకొన్నారు.

దక్షిణ భారతదేశంనుంచి వచ్చిన ఈ నాట్య, సంగీత కోవిదుల బృంద ప్రదర్శనం సెంట్రల్ పార్కులోఉన్న బహిరంగశాల డెలకోర్టు థియేటరులో జరిగింది.

శాంతారావు ప్రదర్శనాన్ని ప్రేక్షకులు ఎంతగొప్పగా ఆనందించారంటే తెరపడిన తరువాత కూడా కొందరు తమ కుర్చీలలోనుంచి లేచి తెగచెవ్వట్లు కొడుతూ వచ్చారు. వారి కోరిక తీర్చడంకోసం ఆమె ఆరుసార్లు తెరలోంచి బయటకువచ్చి కనిపించవలసి వచ్చింది.

రెబెకా హార్క్‌నెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యాన జరిగిన నాట్యోత్సవం సందర్భంగా మిస్ శాంతారావు బృందం నాట్య ప్రదర్శనం జరిగింది. తిరిగి అదివారం రాత్రి కూడా ఏర్పాటు చేశారు. ఆసియా సొసైటీ వారి ప్రదర్శనాత్మక కళా కార్యక్రమాన్ని అనుసరించి శాంతారావు బృందం అమెరికాలో నాలుగు నెలలు పర్యటిస్తున్నది.

డెలకోర్టు థియేటరుకు వచ్చిన వారిలో 2000 మందికిపైగా టిక్కట్లు దొరకక వెళ్ళిపోయారు నిలబడి చూచే స్థానంకూడా కిట కిటలాడిపోయింది. అందుదేత అనేక మంది థియేటరుకు దగ్గరలోఉన్న కొండమీదకెక్కి దూరదర్శనులతో నృత్య ప్రదర్శనాన్ని చూడ ప్రయత్నించారు.

ఆమె రామాయణంలోని ఒక సన్నివేశానికి సంబంధించిన నృత్యం చేసినప్పుడు ప్రేక్షకులు మరీ హెచ్చుగా హర్ష ధ్వానాలు చేశారు.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ నాట్య విమర్శకుడు వాల్టర్ కెర్రీ గతవారం ఆమె జాకబ్స్ పిల్లో నాట్యోత్సవాల సందర్భంగా చేసిన నృత్యాన్ని సమీక్ష చేశారు. బహిరంగ ప్రదర్శనశాలలో సయితం ఆమె నృత్యం అమోఘంగా ఉన్నదని వ్రాశారాయన.

న్యూయార్కు టైమ్స్ సమీక్షకుడు ఆలెన్ హ్యూస్ ఇలా వ్రాశారు:

"మనం సామాన్యంగా చూచే భరతనాట్యంకంటె ఆమె నాట్యం మరీ హెచ్చుగా కదం తొక్కుతూ, మరీ ఎక్కువగా మైమరపించింది".

మల్టీపర్పస్ పాఠశాలల్లో యోగ్యులైన టీచర్లకొరత

హైదరాబాద్, సెప్టెంబరు 11

మల్టీపర్పస్ (బహుళార్థ సాధక) మరియు హైయ్యర్ సెకండరీ పాఠశాలలలో యోగ్యులైన ఉపాధ్యాయుల కొరత తీవ్రముగా ఉందని అధికారుల దృష్టికి తీసుకరావడం జరిగింది.

హైదరాబాదు ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. అన్సారీ, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగానంద, సెకండరీ విద్యా డిప్యూటీ డైరెక్టరు శ్రీ వేణుగోపాల్ నాయుడు పల్లికు ఇన్‌స్పెక్షనుఅని స్టేట్ డైరెక్టరు శ్రీ డి. సంగమేశ్వర రావును కలుసుకొని పై విషయము తెలియజేశారు.

పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల నియామకానికిగాను తెలంగాణ ప్రాంతములోని మల్టీపర్పస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 7 పోస్టులలోను రేటింగు పొందిన గ్రాడ్యుయేట్లను నియమించారనీ, కొన్ని కేసులలో మాత్రము సరియగు ప్రమోషనులు ఇవ్వబడనట్టి పోస్టు గ్రాడ్యుయేటు టీచర్లను నియమించిన అధికారుల దృష్టికి తీసుకరాబడినది.

ఇతర మామూలు పాఠశాలలలో పనిచేస్తున్న పెక్కుమంది పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లను మల్టీపర్పస్ పాఠశాలలో నియమించి వారి సేవలను వినియోగించుకోవచ్చని వారు అధికారులకు తెల్పారు.

ట్రాన్స్‌ఫర్ చేయడము ద్వారా మల్టీపర్పస్ పాఠశాలలలో నియామకము చేయడానికి యోగ్యులైన 150 మంది పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ల జాబితాను అధికారులకుసమర్పించారు. మల్టీపర్పస్ పాఠశాలలలో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లకు ఎక్కువ పోస్టులు కలిగించవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.

పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లకు తగు పోస్టులు ఈవరకే ఉన్నటువంటి ఆ ఏడు పాఠశాలలలోని సిబ్బందికి సంబంధించి త్వరగా చర్య తైకొంటామని అధికారులు హామీ ఇచ్చారు.

సిబ్బందివైఖరి, ఈ ప్రస్తుత పాఠశాలల అవసరాలు, మల్టీపర్పస్, హైయ్యర్ సెకండరీస్కూలు సమర్థవంతముగా అమలుచేయడానికి లక్ష్యమయ్యే సిబ్బందికి సంబంధించిన రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం సమర్పించిన మెమొరాండమై సత్వరచర్యతైకొంటామనికూడా వారు హామీ ఇచ్చారు.

తెలుగుభాషను క్షుణ్ణంగా అభ్యసించాలి

విద్యార్థులకు ఆచార్య ఖండవల్లి హితవు

హైదరాబాద్, సెప్టెం 11

చాదర్‌ఘాట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవము ఉస్మానియా విశ్వవిద్యాలయము తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం చేశారు.

"ఈసంవత్సరము శతవార్షిక జయంత్యుత్సవాలు జరుపుకొన్న వ్యక్తీయ కందుకూరి, గురజాడ, గిడుగువంటివారి విద్యార్థులు క్షుణ్ణంగా, సలక్షణముగా తెలుగుభాష నభ్యసించి శిష్ట వ్యావహారికాంధ్రంలో రచయితలు కావాలి. వివిధ విషయాలు చక్కని శైలిలో వ్రాయడానికి పునాదులు మీ కాదినుండియే ఏర్పడాలి. చక్కని, చిక్కని భావాలు తేటతెల్లముగా మాటలాడడానికి, వ్రాయడానికి పూనుకోవాలి. కవితయ భారతమును అన్ని ఆంధ్ర ప్రాంతాలవారు చదువుకొని సమంగా రసానుభూతిని పొందుతున్నారు. ప్రాచీన కవుల గ్రంథాలలోని మీ పాత్యాంశాలు అసలు గ్రంథాల స్వర్ణభాండాగారానికి మచ్చుతునకలు" అని ఆచార్య ఖండవల్లి ఉద్బోధించారు.

శ్రీమాన్ శిరోమణి చిలుకూరి రంగాచార్యులు (రిటైర్ ఉస్మానియా యూనివర్సిటీ) కవిత్రయ భారతాన్ని గూర్చి వివరించి తాము రచించిన గ్రేయాలను, పద్యాలను శ్రావ్యంగా వినిపించారు.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు

"కురుక్షేత్రం"

నటీనటులు: వీసంపాటి, పులిపాటి, అద్దంకి, మైనేపల్లి, సత్యవతి, కృష్ణకేతి.

రవీంద్రభారతి- హైదరాబాద్

13-9-63 శుక్రవారం రాత్రి 9-0 గం॥

రేట్లు: రు. 10-00, 5-00, 2-50, 1-00.

టిక్కెట్లు దొరికే ప్రదేశములు:-

72284 ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం, 71658 కింగ్స్‌వే స్టోర్స్ } సికింద్రాబాద్

33672 రవీంద్రభారతి— హైదరాబాద్.

నాటకం అయిపోయిన తరువాత టాంక్‌బండ్ ద్వారా మరియు చిక్కడపల్లి ద్వారా సికింద్రాబాద్‌కు బస్సుల ఏర్పాటు గలదు.

రేపు (13-9-63) 2-30 కు

మ్యాట్నీతో ప్రారంభం

ప్యారడైజ్ -సికింద్రాబాదు

ఆటలు: 2-30, 6-30, 9-30

—వాణి విడుదల

"ఉద్యమానికి స్వస్తి చెప్పలేదు: కేవలం వాయిదా వేశాం"--గోరా

హైద్రాబాద్, సెప్టెం 11

ఆడంబర వ్యతిరేకోద్యమాలకు భవిష్యత్తులో ఇతోధిక ప్రాముఖ్యం పొందగలదని సర్వోదయ నాయకుడు శ్రీ గోరా నిన్న ఇక్కడ అన్నారు. ముఖ్యమంత్రి అధికార నివాస గృహమైన గ్రీన్‌ల్యాండ్స్ భవనం ముందు తాను జరిపిన ఐదురోజుల సత్యాగ్రహం రానున్న కాలంలో గైకొనే చర్యలకు దోహదం చేయగలదన్నారాయన.

అన్ని రాష్ట్రాలలోను గవర్నరు నియామకం రద్దుచేయడానికి కృషి చేయడం అలాంటి ఉద్యమంలో ఒకటని ఆయన అన్నారు. పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

"ఉద్యమానికి మేము స్వస్తి చెప్పలేదు. కేవలం వాయిదా వేశాం" అన్నారు గోరా. ఈ ఉద్యమాన్ని పటిష్టం చేయడంపట్ల తమ సహచరులు ఎక్కువ శ్రద్ధ వహించి దాన్ని జాతీయ స్థాయికి తీసుకోరావడానికి కృషి చేస్తారనీ ఆయన అన్నారు.

నిన్న మధ్యాహ్నం శ్రీ గోరా, ఆయన బృందం ముఖ్యమంత్రి ఇచ్చిన విందుకు హాజరైనారు. అయితే గోరా అనుయాయులైన శ్రీ ఆర్. సి. పెమ్మరాజు, శ్రీమతి పెమ్మరాజు, శ్రీ టి. ఎస్. రామారావు అందుకు వ్యతిరేకంగా గ్రీన్‌ల్యాండ్స్ ముందు ప్రదర్శన జరిపారు. గోరా అలా విందుకు హాజరుకావడం ఆయన ఉద్యమానికి అనుగుణ్యంగాలేదని వారు భావించారని తెలుస్తున్నది.

తానుచేసిన పని అనుచితంగా ఏమీ లేదని గోరా అన్నారు. అయితే యువకులైన తన అనుయాయులకు కలిగిన భావాన్ని ప్రశంసించారు.

గజ్డ గ్రామంలో మధ్యాహ్న భోజన పథకం అమలు

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, సెప్టెం 11

జోగిపేట పంచాయతి సమితికి చెందిన గజ్డ గ్రామంలో యీనెల 9వ తేదీన పాఠశాలలలో నాల్గవతరగతికి మరియు మధ్యాహ్నభోజన పథకానికి డి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవము చేశారు. ఈ ఉత్సవానికి బి.డి.ఓ. శ్రీ థామస్ అధ్యక్షత వహించారు. అధికారులు శ్రీ వీరారెడ్డి, శ్రీ పి. శివరాజ, చుట్టుప్రక్కల నుండి అనేక గ్రామాల ప్రజలు హాజరయినారు. శ్రీ లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవము చేస్తూ అధిక సంఖ్యలో బాలబాలకలను పాఠశాలలకు పంపాలని కోరినారు. సాంకేతిక శాస్త్రీయవిజ్ఞానానికి నేడు విద్యముఖ్యావసరమన్నారు. బి.డి.ఓ. థామస్ మాట్లాడుతూ చైనా దురాక్రమణను ప్రతిఘటించే దుకు భారత జాతి సమైక్యం కావాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లాకు ఎస్.ఇ.ఓ. ఎన్. వెంకటేశ్వర్‌రావు, విద్యావిస్తరణాధికారి శ్రీ విఠల్‌రావు, జిల్లాకు ముఖ్య సేవిక శ్రీమతి లక్ష్మిబాయమ్మ కూడా ప్రసంగించారు. సర్పంచు శ్రీ సంగప్ప ధన్యవాదములతో సభ ముగిసింది.

అణ్వస్త్ర నిషేధ ఒప్పందం

(రెండవ పేజి తరువాయి)

వలసి వుంది. నిరాయుధీకరణసంఘం మూడు దశలలో దీనిని సాధించవూనుకుంది. మొదటిది: అణ్వస్త్రాల నిలుపుదల, రెండవది: ఉద్రిక్తతను తగ్గించే చర్యలు, మూడవది: సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ ఒప్పందం తయారీ.

అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధం నాంది మాత్రమే

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదలపై యిప్పుడు ఒప్పందం కుదిరింది. భూ గర్భములో జరిగే ప్రయోగాలకు కూడా యీ నిషేధం విస్తృతంకాగలదని అశించబడుతోంది.

ఈ ఒప్పందం కుదిరినంత మాత్రాన కథ ఆఖరయిందనుకోవడానికి వీల్లేదు. ఇది నాంది మాత్రమే. అంతిమలక్ష్యం సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడం సంపూర్ణ నిరాయుధీకరణఒప్పందం కుదిరితేనే తప్ప నిరాయుధీకరణకృషికి పూనుకోబోము అని చైనా అనడము మూర్ఖమే. చైనా యుద్ధప్రమాదాన్ని నివారించదలుచుకుంటే, ప్రథమములో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపు టొప్పందాన్ని బలపరిచి తరువాత సంపూర్ణనిరాయుధీకరణకు కృషిచేయాలి. వీటన్నింటిని మించి, చైనా తనసేనాబలాన్ని తగ్గించుకోవాలి. కాని, చైనా ప్రభుత్వ విధానం యుద్ధ జ్వాలను రగుల్కొల్పడమే గాని, శాంతి స్థాపన కాదు. తన ఆశలు యీడేరితే సరి, అలా జరగకపోతే సర్వ ప్రపంచాన్నీ విధ్వంసం చేయడానికి సిద్ధంగా వున్నానని చైనా బెదిరిస్తోంది.

చైనా మోసపు ప్రతిపాదనలు

"అణ్వస్త్రాలపై పూర్తి నిషేధము, వాటి పూర్తి విధ్వంసన" సాధించేందుకు చైనా తన ప్రతిపాదనల లేఖలో నాల్గు చర్యలు సూచించింది. ఈ ప్రతిపాదనలలో కొత్త ఏమీలేదు. పైగా ఇవి కేవలం చాలాపాతప్రతిపాదనలు. చైనా పెట్టిన వరస క్రమంలో ఉన్నది ఉన్న మోసం అంతా. చైనావారు పెట్టిన వరస ఇది. మొదటి చర్యగా విదేశాలలోని అణ్వస్త్ర స్థావరాలతో సహా అన్ని సైనిక స్థావరాలను తొలగించి వేయాలట. అటుతర్వాత అణ్వస్త్ర రహిత మండలాల ఏర్పాటు ఇక మూడవ చర్యగా అణ్వాస్త్రాలు ఎగువతి, దిగువతులపై నా, అణ్వస్త్రాలకు సంబంధించిన సాంకేతిక సమాచారం ఒకదేశం మరోదేశానికి అందచేయడం పై నా నిషేధం పెట్టాలట. భూగర్భంలోజరిగే అణ్వస్త్ర పాటవ పరీక్షలతో సహా అణ్వస్త్ర పాటవ పరీక్షలు సమస్తం నిలిపివెయ్యడం నాల్గవచర్య- ఇదీ చివరిది. చైనాతనఅంశాన్ని చివరకు నెట్టి ధిక్కరించేకాదు. చైనా రూపొందించిన విధంగా ఈ ప్రతిపాదనలన్నింటినీ ప్రపంచ దేశాల మహాసభ ఏదైనా ఒక వేళ ఆమోదించడము జరిగినా మొదటి మూడు ప్రతిపాదనలను అమలు పరచడానికి తప్పనిసరిగా చాలాకాలమే పడుతుంది. అంటేదాని అర్థం ఆ దశ వచ్చేదాకా అణ్వస్త్ర పాటవ పరీక్షలు యథేచ్ఛగాకొనసాగుతాయన్నమాట. ఈ చివరిదశ వచ్చేలోగా తమ దేశంలో తాము - స్వయముగా అణ్వస్త్రాలను తయారుచేసుకోగలుగుతామని చైనా బహుశా ఆశిస్తూ ఉండవచ్చు. ఆశ కనుక నెరవేరితే ఆ పరిస్థితిలో చైనా తాను ప్రతిపాదించిన పద్ధతులలో కుదిరినదే అయినా ఈ ఒప్పందాన్ని త్రోసి రాజనదని - ఉఫ్ అని గాలికి విడచిపెట్టదని ఏమిటిహామీ?

ఈ సమస్యా పరిష్కారంపట్ల చైనా ధోరణి అతి నిర్లక్ష్యంగా ఉన్నది. తన ప్రజలతో సహా మొత్తం మానవజాతికి ఈ అణ్వస్త్ర పాటవ పరీక్షల మూలముగా కలిగే తీవ్రనష్టం గురించి చైనా అసలేమీ పట్టించుకోవడం లేదు. ప్రపంచము అశాంతపు దారిని పడ్డదనీ పాపం చైనాఒక్క తీరరిమైన దారిలో పురోగమిస్తున్నదనీ, ప్రపంచ దేశాలన్నీ చెప్పేదితప్పనీ చైనాచెప్పే మాట ఒక్కటే సరియైనదనీ చైనా వాదం అణ్వస్త్ర పాటవపరీక్షలు కొనసాగాలనీ అమాయికులైన అఖిలాది ప్రజలకు హాని జరగాలనీ చైనా అంటోంది.

నిజాయితీలేని చైనా ప్రకటనలు చూచి ప్రపంచ మోసపోదు ఉద్రిక్తతనుసడలించడానికీ,అపాయం నివారించడానికీ అన్ని దేశాలుకూడా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రపంచము నిష్కర్షగా కోరుతున్నది. ఇందుకు భిన్నంగా ప్రవర్తించేవారు-శాంతి పరిరక్షణకు కృషిచెయ్యనివారెవరైనా ఉంటే వారు నిస్సందేహంగా ఆత్మవినాశనానికే దారితీస్తున్నారన్న మాట.

—(శ్రీ) ఎన్. స్వామి

నైతికజీవనమే దేశానికి శ్రేయోదాయకం

మెహర్‌బాబా బోధనలు విశ్వ కల్యాణానికి తోడ్పడు తున్నాయని నిజామాబాదులో మంత్రి అప్పారావు అభిభాషణ

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, సెప్టెం 11

నేడు కులమత, తత్వాలు లంచగొండితనము స్వలాభ అపేక్ష మితిమీరిపోవుచున్నవనీ ప్రజలు నైతిక జీవనం కొనసాగించటమే దేశానికి, శ్రేయోదాయకమనీ నిన్న సాయంత్రం నిజామాబాదులో అవతార మెహెరు బాబా కేంద్రానికి ఎక్సైజ్ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

జగత్కల్యాణానికి అప్పుడప్పుడు అవతార పురుషులు జన్మిస్తున్నారనీ, అటువంటి అవతారపురుషులలో మెహెర్ బాబా ఒకరని ఆయన పేర్కొన్నారు.

దేశములోని పేదరికము, అసూయ నిర్మూలించుటకు, మానవునికి నైతిక ప్రవర్తన నేరుపుటకు. సంఘవృద్ధికి వీరిబోధనలు తోడ్పడుతున్నవని అన్నారు,

ఆంధ్రలో దొంగసారా అక్కడక్క తయారుచేస్తున్నారనీ, లంచగొండితనమును నిర్మూలించుటకు ప్రభుత్వం, అధికారులు ప్రజలు పూనుకొనవలయుననీ ఆయన తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆధ్యాత్మకశక్తి, నూతనత్వము తగినంత అభివృద్ధి మనకు ఈ 15 సంవత్సరముల స్వాతంత్ర్యములో చేకూరినదనీ, ఇతరదేశములు కూడా ఒప్పుకొన్నవనీ ఆయన అన్నారు.

ఒకరికైన ఒకరికి ప్రేమ ఉండవలయుననీ, ప్రేమభావము, భక్తిశ్రద్ధలు మానవునికి ముఖ్యమని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమము ప్రార్థనలో ఆరంభమై మెహరుబాబా సందేశంతో అంతమైనది:

సాయంత్రం ఆరున్నరకు నిజామాబాదు టౌన్‌హాలులో మంత్రి అప్పారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. ఈ సభలో వేదాంతి శ్రీ జి.ఎస్.ఎన్. మూర్తి అవతార మెహర్ బాబా జీవిత చరిత్ర గురించి వివరించును ఇలా పేర్కొన్నారు." బాబాగురించి యావత్ భారతదేశములోనేకాక ప్రపంచమంతా కొనియాడుతూ పెద్ద గ్రంథములు వ్రాసినారు. బాబా ముక్తిసంపాదనములో తాను లోధి చుటకురాలేదనీ మేలుకొలుపుటకు వచ్చాననీ ఆయన ఉద్దేశ్యము. అవతారపురుషుల్లో తాను ఒకడిననీ, దేశక్షేమమునకు కొన్ని సిద్ధాంతాలనుపునరుద్ధరించుటకువాటిని ఆచరణలో పెట్టుటకువచ్చినాననీ, కులమతములు అన్నీ తమవంటే పుట్టినవని బాబా చెప్పారు. భగవద్గీతా, ఖురాన్, బైబిల్ సిద్ధాంతాలను మళ్ళీ మీలో మేలుకొల్పుటకు వచ్చారు. బాబా 38 సంవత్సరములనుంచి మౌనవ్రతము వహించినారు. బాబాలో నూతన శక్తిఉన్నది. బాబా ప్రచారం యావద్భారతములోచేస్తూఉన్నాము.

శ్రీ స్వామి సత్యప్రకాశ ఉదాసీన్ కూడ బాబా గురించి మాట్లాడారు. ఐ.ఎ.యస్. రిటైర్డుకలెక్టరు శ్రీ ప్రకాశ్‌రావుకూడ హాజరైనారు. ఈ మెహర్ బాబా కేంద్రమునకు శ్రీ పార్సి బాలరాజయ్య అధ్యక్షులుగా ఉన్నారు. కార్యక్రమము శ్రీ శర్మ నిర్వహించారు. శ్రీ వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెల్పారు. సభకు ప్రముఖ వ్యాపారస్తులు, అధికారులు, అనధికారులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు.

గీత పారిశ్రామిక సంఘం

జిల్లా గీత పారిశ్రామిక సంఘ ప్రతినిధివర్గము శ్రీ రాజేశ్వర్ గౌడు అధ్యక్షతలో మంత్రి అప్పారావును కలిసి తమ ఇబ్బందులను గురించి విన్నవించి ఒక మెమొరాండము సమర్పించారు.

మెమొరాండములో గీత పారిశ్రామిక సంఘమునకు రెంటల్ ఆరుంబావు శాతము ప్రతిపటా ఎక్కువవుచున్నదనీ, కావలసినన్ని చెట్లుఇవ్వడం లేదనీ, ఖాదీబోర్డులో తమకు సంబంధించిన ప్రత్యేక స్కీములున్న యెడల కేటాయించగలరనీ పేర్కొనబడినది

మంత్రి ప్రతినిధివర్గముతో మాట్లాడుతూ వారి ఇబ్బందులను సానుభూతితో పరిశీలించగలనని హామీ ఇచ్చారు. స్థానిక సూపరింటెండెంట్ శ్రీ భూమారావు డిప్యూటీ కమిషనరును 14వ తేదీ హైద్రాబాదులో కలిసి ఈ ఇబ్బందుల గురించి చర్చించుటకు నిర్ణయించారు.

శిశు సంక్షేమ కేంద్రం

రాత్రి ఎనిమిదిన్నరకు మంత్రి శిశు సంక్షేమ కేంద్రాన్ని సందర్శించి అక్కడ బాలురు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, భవనము తగుసౌకర్యంగా లేనందున విచారంవ్యక్తపరిచారు. బాలురను కుశల ప్రశ్నలువేసినారు స్థితిగురించి అడిగినారు. తగిన భవనము ఏర్పాటుచేయవలయునని సూపరింటెండెంట్‌కు సలహా ఇచ్చారు మంత్రిని స్థానిక ఎక్సైజ్ కంట్రాక్టర్లు కల్పితమ ఇబ్బందులను చెప్పుకొనగా సానుభూతితో పరిశీలించగలనన్నారు. మంత్రి రాత్రి 9న్నరకు తిరిగి హైద్రాబాదుకు ప్రయాణమయ్యారు.

మెసర్ కల్యసూర్యనారాయ

ఉస్మాన్‌షాహీ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, సెప్టెం 11

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)		
పాలాకులుబియ్యం	57-00	60-00
కుజ్జులు	62-00	63-00
19 నెంబర్లు	54-00	58-00
దొడ్డబియ్యం	52-00	53-50
బసంగి	54-00	55-00
నానకరాములు	60-00	63-00
బంగారు తీగెలు	70-00	72-00
గొట్టెబియ్యం	48-00	51-00
24 నెంబర్లు	69-00	71-00
ఎస్.కె.కె. బియ్యం	67-00	70-00
కొత్తసాంబర్లు	65-00	77-00
పాతసాంబర్లు	68-00	78-00
కుసుమబియ్యం	60-00	61-00
వచ్చజొన్నలు	33-00	35 00
చట్టిజొన్నలు	29-00	37-00
తెల్లజొన్నలు	40-00	45-00
పసుపు	140-00	145-00
కందులుపెద్దవి	70-00	76-00
కందులుచిన్నవి	64-00	70-00
మినుములు	60-00	66-00
సెనగలు	46-00	50-00
పెసలు	34-00	41-50
ఉలవలు	28-00	28-50
తెల్లంగు	112-00	125-00
మిరపకాయలు	190-00	270-00
యెల్లిగడ్డ	80-00	85-00
చింతపండు	40-00	60-00
ఉల్లిగడ్డ	25-00	29-00
తెల్లనువ్వులు	80 00	100-00
ఆముదాలు	57-00	59-00
ధనియాలు	55-00	65-00
కుసుమలు	47-00	48-00
ఇలాచిపల్కు పెద్దది	112-00	117-00
ఇలాచిపల్కు సం॥15	76-00	86-00
బన్సిగోధుమలు	51-00	66-00
శర్‌బతిగో	51-00	57-00
కందిపప్పు పెద్దది	95-00	97-00

$4\frac{3}{4}$ శాతం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ బాండ్లు, 1975

రు. 350 లక్షలు

(వడ్డీ చెల్లింపు, అసలు తిరిగి చెల్లింపులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్యారంటీ కలదు)

ఈ బాండ్లు ఇండియన్ ట్రస్ట్స్ చట్టం ప్రకారం ట్రస్టీ సెక్యూరిటీలుగాను ఇన్సూరెన్స్ చట్టం బ్యాంకింగ్ కంపెనీల చట్టాల నిమిత్తం అప్రూవ్డ్ సెక్యూరిటీలుగాను ఉండగలవు.

చెల్లింపు ధర నూటికి రు. 99.50

1975 సెప్టెంబరు 26 నాడు సమాన రేటుకు పొందవచ్చును.

1968 సెప్టెంబరు 23 నుండి విరాళాలు నగదుగాగాని చెక్కుల రూపంలోగాని స్వీకరించబడుతాయి. ఉద్దేశించబడిన మొత్తం రు. 350 లక్షలు దాటాపు చేకూరిన తర్వాత ముందు తెలియబరచకుండానే విరాళాల స్వీకరణ నిలిపి వేయబడవచ్చును. ఏ పరిస్థితుల్లోనైనాసరే 1968 అక్టోబరు 1 నాడు వ్యాపారం ముగిసే గడువు దాటకుండా విరాళాల స్వీకరణ నిలిపివేయ బడుతుంది

(ఎ) ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడఉంటే అక్కడను బొంబాయి, మద్రాసుల్లోనున్న స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాద్ శాఖలన్నింటా (బి) ఢిల్లీ, కలకత్తా, బెంగుళూర్లలోను స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాద్ శాఖలులేని ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో శాఖలు ఎక్కడఉంటే అక్కడను అన్ని స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా శాఖల్లోను (సి) ఎ, బి అంశాలలో పేర్కొనబడిన శాఖలు లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సబ్ ట్రెజరీల్లోను దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

చెల్లింపు షరతులగల ప్రకటన దరఖాస్తు ఫారాలు పైన పేర్కొనబడిన రిసీవింగ్ కార్యాలయాలన్నింటా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలోని అన్ని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు, స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు కార్యాలయాలన్నింటా లభిస్తాయి.

6వ సంయుక్తవారం!

దీపక్: హైదరాబాద్ • అంజలి: సికింద్రాబాద్ మరియు రాష్ట్రంలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

రుద్రప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

పునరన్న

నవయుగ

నిర్మాత: ఎవి.సుబ్బారావు దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

రేపు మధ్యాహ్నం 12-00 కు గొప్ప విడుదల

సైరాబాను & షమ్మీ కపూర్.

లక్షలాది ప్రేమికుల ప్రణయస్వప్నాలను వినోదవంతంగా చిత్రించిన హాస్యరస చిత్రం

సుభాష్ దేశాయ్ సమర్పించు:

* బ్లఫ్ మాస్టర్ *

★ అందాలరాణి సైరాబాను, లలితాపాండర్, నిరంజన్‌శర్మ, మోహన్‌చోటి, రషీద్‌ఖాన్, టున్‌టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయ్. సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ. పాటలు: రాజేంద్రకృష్ణ.

అశోక్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 12-0, 3-15, 6-30, 9-30.

అశోక్‌లో నేటి నుండి ఉ॥ 10-0 గం. నుండి 12-00 గం॥ వరకు

మినర్వాలో ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్

మరియు రీగల్ టాకీస్ - బొరంగాబాద్.

—రమేశ్ ఫిలిమ్స్ విడుదల

రేపు సా॥ 3-00 గం. మ్యాట్నీతో ప్రారంభం

మహోజ్వల భక్తిరసగాథ

జ్ఞానేశ్వర్ ఉపన్యాసములవిని ఆనందించండి:

★ వి.యస్.యస్ కథలకు... జ్ఞానేశ్వర్ (తెలుగు) ★

సాగర్ - హైద్రాబాద్ — అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30 గం.

—బాక్సాఫీస్ పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 2-30 గం. గొప్ప విడుదల

శాస్త్రీయమైన సంగీతం, అసాధారణమైన విషాదాత్మక చిత్రం.

చెంచులక్ష్మి

(తెలుగు)

దర్శకత్వం. బి. ఎ. సుబ్బారావు — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: నాగేశ్వరరావు, అంజనీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

రమల్ టాకీస్

హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30

Edited Printed published by N Narotham Reddy M. A. for the Golkonda publications Ltd at Golkondaprinting press Hyderabad A. p